తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం 09 అక్టోబర్ 2026 | పేజీలు : 8
Follow :



## పోలీసుల తీరుపై బాధిత రైతు ఆవేదన

**భూవివాదంలో దాడి చేసిన వారిపై ఫిర్యాదు చేస్తే తనపైనే కేసులు పెట్టారని ఆరోపణ**



ఆత్మకూర్(ఎం) జనంసాక్షి : మండల కేంద్రానికి చెందిన ఏనుగు గౌతమ్ రెడ్డి సన్నాఫ్ సత్యనారాయణ రెడ్డి తన వ్యవసాయ భూమికి సంబంధిం చిన వివాదంలో పోలీసులు ఏకపక్షంగా వ్యవహరి స్తున్నారని ఆరోపించారు. తనకు న్యాయం చేయ కపోతే ఆత్మకూర్ పోలీస్‌స్టేషన్ ఎదుట ఆత్మహత్య చేసుకోవడం తప్ప మరో మార్గం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా 2లో

## జ్ఞానేష్కుమార్ రాజీనామా చేయాల్సిందే

వార్తా లోపలి పేజీలో

# ఇసుక లారీల బీభత్సం.. రహదారులు ఛిద్రం

- 16 టైర్ల భారీ వాహనాలతో భద్రాచలం?వెంకటాపుర ం రహదారి అధ్వానం
- ప్రయాణ సమయం రెట్టింపు.. వరుస ప్రమాదాలతో ప్రజల్లో ఆందోళన
- వెంటనే పునర్నిర్మించాలని బీజేపీ నేతల డిమాండ్

భద్రాచలం అక్టోబరు 08 (జనంసాక్షి) ఇసుక లారీల బీభత్సంతో భద్రాచలం?వెంకటాపురం ప్రధాన రహదారి ఛిద్రమవుతోందని బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు గుగులోత్ బాలు నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ కార్యదర్శి కేశగాని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. 16 టైర్ల భారీ లారీలు నిరంతరం రాకపోకలు సాగిస్తుండటంతో ఇప్పటికే అధ్వానంగా ఉన్న రహదారి మరింత దెబ్బతింటోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు 40 కిలోమీటర్ల మేర ఉన్న ఈ ప్రధాన రహదారి ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోక గుంతలమయంగా మారిందని తెలిపారు. పెద్దపెద్ద గుంతలు, కొట్టుకుపోయిన తారు కారణంగా వాహనదారులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. వర్షాలకు గుంతల్లో నీరు చేరి అవి కనిపించకపోవడంతో ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోందన్నారు.భారీ ఇసుక లారీల రాకపోకలతో రహదారి వేగంగా దెబ్బతింటోందని, ఓవర్‌లోడ్ వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రహదారి దుస్థితి కారణంగా ప్రయాణ సమయం రెట్టింపు అవుతోందని, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, రోగులు, గర్భిణులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అత్యవసర సమయాల్లో అంబులెన్సులు సైతం ఆలస్యమయ్యే పరిస్థితి ఉందన్నారు. రోడ్డు పక్కన డ్రైనేజీ లేకపోవడం, రాత్రివేళల్లో తగిన వెలుతురు లేకపోవడం, హెచ్చరిక బోర్డులు లేకపోవడం ప్రమాదాలకు మరింత కారణమవుతున్నాయన్నారు. గుంతలను మట్టితో పూడ్చడం వంటి తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఆర్‌అండ్‌బీ అధికారులు తక్షణమే రహదారిని పరిశీలించి గుంతలను అత్యవసరంగా పూడ్చడంతో పాటు భద్రాచలం?వెంకటాపురం రహదారిని పూర్తిస్థాయిలో పునర్నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇసుక లారీలకు బరువు పరిమితులు, వేగ నియంత్రణలు అమలు చేసి, ఓవర్‌లోడ్ వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ సమస్యపై అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించాలని బాలు నాయక్, కేశగాని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే ప్రజలతో కలిసి బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.



## ఉచిత పోలీస్‌ఎస్సై శిక్షణకు గిరిజన యువత ఎంపిక

- స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా 100 మంది ఎంపిక.. ఈ నెల 15 నుంచి శిక్షణ తరగతులు..
- ఐటీడీఏ పీవో బి.రాహుల్..

భద్రాచలం అక్టోబరు 08 (జనంసాక్షి) పోలీస్, ఎస్సై ఉద్యోగాల కోసం గిరిజన యువతకు ఐటీడీఏ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ అందించనున్నట్లు ఐటీడీఏ పీవో బి.రాహుల్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నిష్ణాతులైన శిక్షకులతో ప్రిలిమినరీ పరీక్షలకు సన్నద్ధం చేసేలా ప్రత్యేక తరగతులు నిర్వహించడంతోపాటు ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 10న భద్రాచలంలోని బీఎడ్ కళాశాలలో ప్రిలిమినరీ, స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఉదయం 9.30 గంటలలోపు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, ఉదయం 10 గంటలకు పరీక్ష ప్రారంభమవుతుందని సూచించారు. ఈ నెల 12న ఫలితాలు వెల్లడించి, సర్టిఫికెట్ల పరిశీలన అనంతరం 15వ తేదీ నుంచి శిక్షణ తరగతులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. గిరిజన యువత ఉద్యోగ అవకాశాలు పొందేలా శిక్షకులు ప్రత్యేక శ్రద్ధతో బోధించాలని పీవో రాహుల్ సూచించారు. ఈ సందర్భంగా శిక్షకులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ చందన, పీఈటీ సీ ప్రిన్సిపాల్ డాక్టర్ వీరు నాయక్, వివిధ సబ్జెక్టుల శిక్షకులు పాల్గొన్నారు.

## గిరిజన రైతులకు నిరంతర ఆదాయ వనరులు కల్పించాలి
### ఐటీడీఏ పీఓ బి. రాహుల్



భద్రాచలం అక్టోబరు 08 (జనంసాక్షి) మారుమూల గిరిజన గ్రామాల్లో నివసిస్తున్న చిన్న, సన్నకారు రైతులకు సాంకేతిక సహకారంతో పాటు అవసరమైన మార్గదర్శకత్వం అందించి, వారికి స్థిరమైన, నిరంతర ఆదాయ వనరులు కల్పించేలా చర్యలు చేపట్టాలని ఐటీడీఏ పీఓ బి. రాహుల్ సూచించారు. గురువారం ఐటీడీఏ కార్యాలయంలో భారత్ రూరల్ లైవ్లీహుడ్స్ ఫౌండేషన్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి కుల్దీప్ సింగ్, మనస్ మర్యాదపూర్వకంగా పీఓను కలిశారు. 2025?26 ఆర్థిక సంవత్సరం నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కరకగూడెం, దుమ్ముగూడెం, చర్ల మండలాల్లో ఈ కార్యక్రమం అమలు చేస్తున్నట్లు పీఓ తెలిపారు. రైతుల పొలాల్లో ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ సిస్టమ్ అగ్రో-హార్టికల్చర్, న్యూట్రి గార్డెన్స్, పంటల వైవిధ్యీకరణ వంటి ప్రదర్శన నమూనాలను ఏర్పాటు చేసి, వాటిని ప్రభుత్వ పథకాలతో అనుసంధానం చేసి విస్తృతంగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాల ద్వారా చిన్న, సన్నకారు రైతులకు అదనపు ఆదాయ అవకాశాలు కల్పించడంతో పాటు వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. సీఈఓ కుల్దీప్ సింగ్ మాట్లాడుతూ గిరిజన రైతులకు అవసరమైన సాంకేతిక సహకారం అందించడంతో పాటు సంబంధిత కార్యక్రమాలకు ఈ-డీపీఆర్‌లను సిద్ధం చేసి మూడు నెలల్లో సమర్పించేందుకు సహకరిస్తామని తెలిపారు. ప్రభుత్వ శాఖల సమన్వయం, కన్వర్జెన్స్ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులను వినియోగించి మరిన్ని కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేయవచ్చన్నారు. సమావేశంలో తెలంగాణ రాష్ట్ర బృందం సభ్యులు రాజకృపాల్, శ్రీనివాసరావు, సాయి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలుర వసతి గృహాల్లో దయనీయ పరిస్థితులు..!

**భోజనం,తాగునీరు,పారిశుధ్యం,భద్రతపై విద్యార్థుల ఆందోళన.. వార్డెన్ల గైర్హాజరుతో పర్యవేక్షణ లోపం..?**





పి.ఏ.పల్లి,అక్టోబర్ 08(జనంసాక్షి ) పి.ఏ.పల్లి మండల కేంద్రంలోని గిరిజన బాలుర వసతిగృహం,ఎస్సీ సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహాల్లో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వార్డెన్ల గైర్హాజరు, బాత్రూం తలుపుల ధ్వంసం,నీటి సరఫరా లోపం,పారిశుధ్య సమస్యలతో విద్యార్థుల ఆరోగ్యం,భద్రత ప్రశ్నార్థకంగా మారాయి.ప్రభుత్వ బాలుర వసతి గృహాల్లో విద్యార్థులు కనీస సౌకర్యాల కోసం ఇబ్బందులు పడుతున్నారు. భోజనం, తాగునీరు, పారిశుధ్యం, భద్రత వంటి మౌలిక వసతులు సరిగా లేకపోవడంతో వారి చదువుపై ప్రతికూల ప్రభావం పడుతోందని విద్యార్థులు,తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా సమస్యలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయని ఆరోపిస్తున్నారు.స్థానికంగా నివసించని వార్డెన్లతో విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వార్డెన్లు అందుబాటులో లేకపోవడంతో రాత్రివేళల్లో అనారోగ్యం, అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు విద్యార్థులకు తక్షణ సహాయం అందడం లేదని తెలుస్తోంది.హాజరు పర్యవేక్షణ, భోజన నాణ్యత,విద్యార్థుల భద్రత వంటి అంశాల్లోనూ పర్యవేక్షణ లోపిస్తున్నదని విద్యార్థులు చెబుతున్నారు.కొందరు వార్డెన్లు వారానికి కొద్దిసార్లు మాత్రమే వసతి గృహాలకు వస్తుండటంతో నిర్వహణ బాధ్యతలు సిబ్బందిపై లేదా విద్యార్థులపైనే పడుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. బాత్రూం తలుపులు విరిగిపోవడంతో విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గోప్యత లేకపోవడం, తలుపులు సరిగా మూసుకోకపోవడం వల్ల ముఖ్యంగా రాత్రి వేళల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు తెలిపారు.కొన్ని చోట్ల నీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో బాత్రూంలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. దోమలు, దుర్వాసన, మురుగు సమస్యలతో విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ బాలుర గిరిజన వసతి గృహం అక్కంపల్లి రిజర్వాయర్కు సమీప దూరంలో ఉండడంతో పాములు,తేళ్లు ,కీటకాలు వస్తున్నాయని విద్యార్థులు వాపోతున్నారు. "సమస్యలను పలుమార్లు సిబ్బంది దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం లభించలేదు.

# టీబీ రహిత గ్రామంగా యరగండ్లపల్లి

## సర్పంచ్ సంతోష్ యాదవ్‌కు కలెక్టర్ ప్రశంసాపత్రం



**మర్రిగూడ, అక్టోబర్ 8 (జనంసాక్షి)** టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా మర్రిగూడ మండలం యరగండ్లపల్లి గ్రామం టీబీ రహిత గ్రామంగా ఎంపికైంది. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వల్లల సంతోష్ యాదవ్‌కు జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ ప్రశంసాపత్రం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంతోష్ యాదవ్ మాట్లాడుతూ.. టీబీ నిర్మూలనకు ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమన్నారు. వ్యాధి లక్షణాలను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స పొందడంతో పాటు, టీబీపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. టీబీ రహిత గ్రామం, ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. యరగండ్లపల్లిని టీబీ రహిత గ్రామంగా తీర్చిదిద్దడంలో కృషి చేసిన ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్యశాఖ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలకు సర్పంచ్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేస్తూ ఆరోగ్యవంతమైన గ్రామ నిర్మాణానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## ప్రభుత్వ బాలుర వసతి గృహాల్లో

# దయనీయ పరిస్థితులు..!

రాత్రివేళల్లో వార్డెన్ అందుబాటులో లేకపోవడంతో భయంగా ఉంటుంది. బాత్రూం తలుపులు మరమ్మతు చేయాలని కోరినా పట్టించుకోవడం లేదు" అని కొందరు విద్యార్థులు వాపోయారు. తల్లిదండ్రులు కూడా వసతి గృహాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి,విద్యార్థుల భద్రతకు హామీ కల్పించాలని అధికారులను కోరుతున్నారు.

**-సమాచార హక్కు చట్టం బోర్డు యందు మారని పేర్లు.!**

సమాచార హక్కు చట్టం బోర్డు యందు గతంలో ఇక్కడ పనిచేసిన వసతి గృహ అధికారి బదిలీ అయినా కూడా కనీసం పేరు కూడా మార్చలేదని అక్కడికి వచ్చిన వారు గుసగుసలాడుకుంటున్నారు. ఇప్పటికైనా సమాచార హక్కు చట్టం బోర్డుపై పేర్లు మార్చాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకుడికి పీహెచ్‌డీ పట్టా



**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 8 (జనంసాక్షి):** దేశ్‌ముఖిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఈఈఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కణితి అశోక్‌కుమార్ ఎన్ఐటీ వరంగల్ నుంచి పీహెచ్‌డీ పట్టా సాధించారు. ఇంప్రూవ్డ్ ఎల్ఈడీ పవర్ డ్రైవర్స్ ఫర్ ఎనర్జీ ఎఫిషియెంట్ లైటింగ్ సిస్టమ్స్ అంశంపై ఆయన పరిశోధన నిర్వహించినట్లు యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ ఎస్. అనిల్‌కుమార్ తెలిపారు. ఎన్ఐటీ వరంగల్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ బి.ఎల్. నరసింహరాజు పరిశోధన మార్గదర్శకులుగా వ్యవహరించినట్లు పేర్కొన్నారు. పరిశోధనలో నాలుగు అధునాతన ఎల్ఈడీ డ్రైవర్ సాంకేతికతలను అభివృద్ధి చేసి, 95.7 శాతం వరకు సామర్థ్యం, 0.997 వరకు పవర్ ఫ్యాక్టర్, 6.8 శాతం వరకు తక్కువ టీఎచ్‌డీ సాధించినట్లు తెలిపారు. ఈ సాంకేతికతలు విద్యుత్ వినియోగం, కార్బన్ ఉద్గారాలను తగ్గించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. డాక్టర్ అశోక్‌కుమార్‌ను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, యూనివర్సిటీ అడ్వైజర్, రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ పూనం మాలకొండయ్య, డైరెక్టర్ డాక్టర్ ఎస్. అనిల్‌కుమార్, డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

## తెలంగాణ జర్నలిస్టుల జేఏసి జిల్లా ఉపాధ్యక్షుడిగా నడిగోటి కృష్ణ

**ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్**



**రామన్నపేట, అక్టోబర్ 8 (జనంసాక్షి):** తెలంగాణ జర్నలిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీ (టిజెజెఏసి)యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడిగా రామన్నపేట మండలం జనంపల్లి గ్రామానికి చెందిన ప్రజాసాక్షి దినపత్రిక విలేఖరి నడిగోటి కృష్ణ నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు తొగరి కరుణాకర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బుంగ చాందిని ఒక ప్రకటనలో తెలియజేశారు. నూతనంగా నియమితులైన నడిగోటి కృష్ణ తక్షణమే బాధ్యతలు చేపట్టి జేఏసీ నియమ నిబంధనలను పాటిస్తూ క్రమశిక్షణతో పని చేయాలని సంస్థ చేపట్టే కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం కృష్ణ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం, హక్కులు, సమస్యల పరిష్కారం కోసం జేఏసీ ఆశయాలకు అనుగుణంగా యూనియన్లు, క్లబ్బు, అసోసియేషన్లు అన్ని వర్గాల జర్నలిస్టు మిత్రులను కలుపుకొని నిరంతరాయంగా కృషి చేస్తూ జేఏసీ ఆశయాలు నెరవేరేవరకు నాకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ నా వంతు సహకారం అందిస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన జర్నలిస్ట్ మిత్రులకి ధన్యవాదాలు తెలిపారు.

## షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు



**రామన్నపేట, అక్టోబర్ 8 (జనంసాక్షి):** రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం మహిళా సాధికారత విభాగం, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో షీ టీం పట్ల అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షీ టీం ప్రతినిధులు రవీందర్ రెడ్డి, అశోక్ పాల్గొని మహిళల భద్రత, మహిళలపై వేధింపులను నివారించడం, అత్యవసర పరిస్థితుల్లో షీ టీం ను సంప్రదించే విధానం, అందుబాటులో ఉన్న సహాయ సేవలపై కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఆర్. రత్న మంజుల మాట్లాడుతూ షీ టీం మహిళలను చైతన్య పరచడానికి, సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యల్ని నివారించడానికి ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత విభాగం కోఆర్డినేటర్ ఎం. అనిత, జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారులు డాక్టర్ జె. చిన్నబాబు, డాక్టర్ జి. సునీత, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.లక్ష్మీ నీలిమతో పాటు అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఈసీ జ్ఞానేష్ కుమార్ ను తొలగించాలంటూ

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన



**యాదగిరిగుట్ట అక్టోబర్ 8 (జనంసాక్షి)** సీఈసీ జ్ఞానేష్ కుమార్ ను పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ రాస్తారోకో చేశారు..రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీతో పాటు ఇండియా కూటమి నేతల అరెస్ట్ ను నిరసిస్తూ భారత ప్రజాస్వామ్యానికి బ్లాక్ డే గా పాటిస్తూ నిరసన చేశారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే బర్తరఫ్ చేసి అరెస్ట్ చేయాలన్నారు. ఓట్ చోరీకి ప్రధాన బాధ్యుడైన సీఈసీ జ్ఞానేష్ కుమార్ ను వెనకేసుకొస్తున్న ప్రధాని మోదీని గద్దె దింపే వరకు కాంగ్రెస్ పోరాటం ఆపదన్నారు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య..బీజేపీ ఓటు చోరీ పై పోరాటం చేస్తున్న లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ,సీనియర్ నాయకులు,ఇండియా కూటమి ఎంపిలపై దౌర్జన్యంగా వ్యవహరించి లాఠీచార్జ్ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాస్తారోకో అనంతరం సీఈసీ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేయాలని కాంగ్రెస్ శ్రేణుల యత్నం చేశారు. దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకున్నారు పోలీసులు. అనంతరం ఆలేరు లో నిరసన కార్యక్రమంలో చేపట్టారు.కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ గుండ్లపల్లి వాణి భారత్ గౌడ్,డీసీసీ జనరల్ సెక్రటరీ కానుగు బాలరాజు గౌడ్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ముక్కెర్ల మల్లేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ గుండ్లపల్లి భరత్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఏఐకేఎస్ మహాసభలను జయప్రదం చేయాలి

## సీపీఎం ఇంటింటి ప్రచారం

**మేళ్లచెరువు జనంసాక్షి** మేళ్లచెరువులో సీపీఎం ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలను పంపిణీ చేశారు. సీపీఎం మండల కార్యదర్శి పట్టేపు సైదులు మాట్లాడుతూ నవంబర్ 15 నుంచి 18 వరకు నల్లగొండలో జరిగే మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. రైతులకు గిట్టుబాటు ధర, సాగునీరు, విద్యుత్, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, మార్కెట్ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాలను కోరారు. రైతు సమస్యల పరిష్కారానికి ఉద్యమాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు బద్దుల సైదులు, బి. సైదులు, నరసింహారావు, కమతం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ పోరుబాట..!

## రాహుల్,ప్రియాంక గాంధీల అరెస్టులకు నిరసనగా పి.ఏ.పల్లి,గుడిపల్లిలో బ్లాక్ డే



**పి.ఏ.పల్లి,అక్టోబర్ 8 (జనసాక్షి):** ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని పి.ఏ.పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు నేర్మటి సతీష్‌రెడ్డి, గుడిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ అన్నారు.ఏఐసీసీ పిలుపు, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు గురువారం పి.ఏ.పల్లి మండల కేంద్రంలోని అంగడిపేట స్టేజ్ వద్ద బ్లాక్ డే నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశంలో ఓట్ల చోరీపై పోరాడుతున్న కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీలపై ఢిల్లీలో బీజేపీ పోలీసులు దౌర్జన్యానికి పాల్పడి, అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు.కాంగ్రెస్ జెండాలు చేతబట్టి బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే చర్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు.ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు రాహుల్‌గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు.బీజేపీ అరాచక పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరు మండలాల ముఖ్య నాయకులు, సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు,కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టిబి లేని గ్రామాలుగా మాడుగులపల్లి మండలానికి చెందిన మూడు పంచాయతీలు

**◆నల్గొండలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రతిష్టాత్మక అవార్డులు ప్రదానం**

**◆సర్పంచ్‌లు సరిత, కావ్య, ఉమా వెంకన్నలకు అభినందనల వెల్లువ**



**మాడుగులపల్లి అక్టోబర్ 8 (జనం సాక్షి):** మండల పరిధిలోని కేశవపురం, గంద్రమాలగూడెం, సీతయ్యతండా గ్రామ పంచాయతీలు క్షయ (టిబి) వ్యాధి నిర్మూషణలో విశేష కృషి చేసి, నల్గొండ జిల్లా స్థాయిలోనే ప్రత్యేక గుర్తింపు సాధించాయి ఈ మూడు గ్రామాలను వైద్యాధికారులు పక్కా సర్వే ద్వారా టిబి రహిత గ్రామాలు గా గుర్తించారు నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఈ అవార్డులు, ప్రశంసా పత్రాలను ఘనంగా అందుకున్నారు అవార్డులు అందుకున్న ప్రజాప్రతినిధులు కేశవపురం సర్పంచ్ సరిత రమేష్,గంద్రమాలగూడెం సర్పంచ్ బొబ్బిలి కావ్య శ్రీనివాస్,సీతయ్యతండా సర్పంచ్ రాయలపు ఉమా వెంకన్న ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో ముందస్తు వైద్య పరీక్షలు, క్రమం తప్పకుండా మందుల పంపిణీ, వైద్యారోగ్య శాఖ సమన్వయంతో గ్రామాలను టిబి రహితంగా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. ఇతర గ్రామాలకు కూడా వీరు ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. ఈ గుర్తింపు రావడం పట్ల సర్పంచ్‌లు సంతోషం వ్యక్తం చేస్తూ గ్రామ ప్రజలు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారుల నిరంతర సహకారంతోనే ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా గ్రామాల సమగ్ర అభివృద్ధికి, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారులు, సిబ్బంది, మండల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## బూరుగడ్డ ఆలయ ఇంచార్జి కార్యనిర్వహణాధికారిగా నాగేళ్ల శంబిరెడ్డి బాధ్యతల స్వీకరణ

**హుజూర్ నగర్, అక్టోబర్ 8 (జనంసాక్షి):** మండలంలోనిబూరుగడ్డ గ్రామంలో గల శ్రీ ఆదివరాహ లక్ష్మీ నరసింహ వేణుగోపాల స్వామి దేవస్థానంకార్యనిర్వహణాధికారిగా 14 సంవత్సరాల పాటు సేవలందించిన ఎం.పి. లక్ష్మణ్ రావు (గ్రేడ్-1) బదిలీపై శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం, సూర్యాపేటకు వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్, ధర్మకర్తలు, అర్చకులు, సిబ్బంది ఆయనను ఘనంగా శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు. అనంతరం గురువారం బూరుగడ్డ దేవస్థానం ఇంచార్జి కార్యనిర్వహణాధికారిగా నాగేళ్ల శంబిరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు ఆలయ చైర్మన్, ధర్మకర్తలు, అర్చకులు, సిబ్బంది ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించి అభినందించారు. ప్రస్తుతం ఆయన మేళ్లచెరువు దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని భిక్షం గౌడ్, ఆలయ ధర్మకర్తలు - యరగాని సతీష్, ప్రార్థన బోయిన గంగయ్య, గూడెపు నాగలింగం, అద్దంకి సంధ్య నాగేశ్వరరావు, పిట్టల గురవయ్య, కస్తల శంకర్, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, వెల్లటూరు దేవస్థానం కార్యనిర్వహణాధికారి కున్ రెడ్డి కొండారెడ్డి, గ్రామ సర్పంచ్ యరగాని రాధానాగరాజు, చీకురి నారాయణ, ఆలయ సిబ్బంది వై. కిరణ్ గౌడ్, వై. రమేష్, వై. ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## జెర్రిపోతులగూడెంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయాలి

**లో-వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అఖిలపక్షాల డిమాండ్**

**చిలుకూరు, అక్టోబర్ 08(జనంసాక్షి):** మండలంలోని జెర్రిపోతులగూడెం గ్రామంలో నెలకొంటున్న లో-వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్యాలయంలో అఖిలపక్ష పార్టీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీఐ, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, తెలుగుదేశం పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో వ్యవసాయ అవసరాలకు విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న విద్యుత్ సరఫరా వ్యవస్థతో తరచూ లో-వోల్టేజ్ సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. గ్రామానికి ప్రత్యేకంగా విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేస్తే లో-వోల్టేజ్ సమస్య తగ్గడంతో పాటు రైతులు, గృహ వినియోగదారులకు స్థిరమైన విద్యుత్ సరఫరా అందే అవకాశం ఉందన్నారు. సబ్‌స్టేషన్ ఏర్పాటుకు మద్దతుగా గ్రామంలోని రైతులు, ప్రజల నుంచి సంతకాలను సేకరించారు. సబ్‌స్టేషన్‌కు స్థలం కేటాయించాలని సేకరించిన సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఉద్దండు నారాయణ, రెమిడాల రాజు, కాంగ్రెస్ నాయకులు మద్ది సుదర్శన్‌రెడ్డి, కోట నారాయణ, బీఆర్ఎస్ నాయకులు అనంతు వెంకటయ్య, గండు నర్సయ్య, బీజేపీ నాయకులు పిచ్చిరెడ్డి, మద్ది రామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులతో అనేక ప్రయోజనాలు

**తహసిల్దార్ పీ రాధ**



**బొమ్మలరామారం అక్టోబర్ 8 (జనం సాక్షి)** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల రేషన్ సరుకులతో పాటు అనేక ప్రజా ప్రభుత్వ ఉపయోగాలకు గుర్తింపు కార్డుల పని చేస్తుందని బొమ్మలరామారం తహసీల్దార్ పి రాధ తెలిపారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గురువారం బొమ్మలరామారం మండల కేంద్రంలో చౌక ధరల దుకాణం షాప్ నెంబర్ 11 ద్వారా లబ్ధిదారులకు 913 స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి తహసిల్దార్ ముఖ్య అతిథిగా హాజరైనారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను ప్రతి ఒక్క రేషన్ కార్డు లబ్ధిదారులు తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు స్మార్ట్ కార్డుల వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని స్మార్ట్ కార్డును భద్రంగా ఉంచుకోవలసిన అవసరం ఉందని ఆమె తెలిపారు సమాజంలో వస్తున్న డిజిటల్ మార్పులకు అనుగుణంగా ప్రభుత్వం స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తుందని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో బొమ్మలరామారం గ్రామ సర్పంచ్ కట్ట ఉమాదేవి శ్రీకాంత్ గౌడ్ కాజీపేట సర్పంచ్ పల్లెపాటి రాములు ఎంపీడీవో శ్యామల స్థానిక ఎస్సై బుగ్గ శ్రీశైలం తో పాటు ఉప సర్పంచ్ ఎలబోయిన జంగయ్య ఆత్మ కమిటీ డైరెక్టర్ రాంపల్లి మహేష్ సింగిల్ విండో డైరెక్టర్ ఉట్ల నరసింహ దేవస్థాన కమిటీ చైర్మన్ రాంపల్లి వెంకటేష కాజీపేట ఉప సర్పంచ్ రామిడి శ్రీకాంత్ రెడ్డి బొమ్మలరామారం రేషన్ షాప్ డీలర్ బేతాళ సంధ్యారాణి శ్రీనివాసులు వార్డు సభ్యులు తుడుం గిరి జూపల్లి సునీత పర్రి బబీత గ్రామ పెద్దలు ఎలబోయిన బిక్షపతి కేంసారం శంకరయ్య కాంగ్రెస్ ముఖ్య నాయకులు మర్రి భగవంత రెడ్డి మైలారం యాదయ్య మలేబోయిన రఘు పండుగ రాజు జూపల్లి విజయ రాములు పండుగ రాములు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగార్జునసాగర్ శాసనసభ్యులు జయవీర్ రెడ్డి జన్మదిన వేడుకలు




**తిరుమలగిరి (సాగర్) అక్టోబర్ 08,(జనంసాక్షి):** తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జటావత్ లాలు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బాలికలతో కలిసి కేక్ కటింగ్ చేసి పాఠశాలలోని సుమారు 325 మంది బాలికలకు అన్నం ప్లేట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్ ,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఆంగోత్ శ్రీనునాయక్ ,సర్పంచులు పగడాల పున్నమ్మ సైదులు , వట్టాల శ్రీనివాస్ గౌడ్ , జటావత్ లైలా పరమేష్, వాంకుడోతు లాలు నాయక్ , సపావత్ బాలునాయక్ ,జటావత్ కమల కస్నా నాయక్ ,పాల్తి కిషన్ నాయక్,రమావత్ సోని శంకర్ నాయక్ ,నాయకులు జంగాల రవీంర్ , బద్దెల వెంకన్న, అనుముల అంజి , నాగేశ్వరరావు ,చిన్న మల్లయ్య, రమేష్ నాయక్, ఎస్ఓ కవిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో రైతు మృతి



**పెన్ పహాడ్, అక్టోబర్ 08 (జనం సాక్షి) :** విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని మేఘ్యా తండా గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం మెగ్యాతండ గ్రామానికి చెందిన లకావత్ శ్రీను తండ్రి పాండు వయస్సు.45 సం.లు గురువారం ఉదయం సుమారు 5 గంటల సమయంలో మృతుడు తన వ్యవసాయ భూమి వద్దకు వెళ్ళి అక్కడ మోటారుకు కరెంట్ రానందున కర్రతో ట్రాన్స్ఫార్మర్ ఫీజును సరి చేస్తుండగా ప్రమాదవశాత్తు వరంపై నుండి కాలుజారి ట్రాన్స్ఫార్మర్ వైరు పై పడి కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతిచెంది నట్లు తెలిపారు. భార్య శైలజ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ బాలు నాయక్ తెలిపారు...

## ఘనంగా ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి జన్మదినం

**గుర్రంపోడు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గంగలి కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం**

**గుర్రంపోడు, సెప్టెంబర్ 08 (జనంసాక్షి)** నాగార్జునసాగర్ నియోజకవర్గ యువ నాయకుడు, ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని గుర్రంపోడు మండలం చింతగూడెం గ్రామ సర్పంచ్, గుర్రంపోడు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గంగలి కృష్ణ ఆధ్వర్యంలో అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఇటువంటి సేవా కార్యక్రమం చేపట్టడం ఎంతో ఆనందంగా ఉందని గంగలి కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన అనాథాశ్రమంలోని చిన్నారులకు స్వయంగా భోజనం వడ్డించి, అన్నదానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే జై వీర్ రెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న యువ నాయకుడు జై వీర్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, ప్రజలకు మరింత సేవ చేయాలని ఆయన ఆకాంక్షించారు. పుట్టినరోజు వేడుకలను ఆర్భాటాలకు దూరంగా ఉంచి, సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ద్వారా సమాజానికి ఒక మంచి సందేశాన్ని అందించామని గుర్రంపోడు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గంగలి కృష్ణ ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, స్థానిక నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**తాసిల్దార్ సరోజ పావని సర్పంచ్ నరేష్**

**మాడుగులపల్లి, అక్టోబర్ 08 (జనం సాక్షి):** నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ సమీపంలో గురువారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల తహశీల్దార్ సరోజ పావని హాజరై అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.



ఈ సందర్భంగా తహశీల్దార్ సరోజ పావని మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలనే లక్ష్యంతో ఈ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు డిజిటల్ విధానంలో రూపొందించిన ఈ కార్డుల ద్వారా లబ్ధిదారులకు మరింత సులభంగా, పారదర్శకంగా రేషన్ సరుకులు అందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆరూరి నరేష్, పంచాయతీ కార్యదర్శి శ్రవణ్, జిపిఓ పెదమం శ్రీనివాస్, స్థానిక వార్డు మెంబర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జ్ఞానేష్కుమార్ రాజీనామా చేయాల్సిందే

**ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 8 (జనంసాక్షి )** ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్కుమార్ రాజీనామా చేయాల్సిందేనని విపక్షాలు నినదించాయి. తప్పుడు మార్గంలో ఎన్నికలు నిర్వహిస్తున్న పద్ధతిని మార్చాలని డిమాండ్ చేశాయి. ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ గురువారం ఖమ్మంలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక పెవిలియన్ మైదానం నుంచి మయూరిసెంటర్ పాత బస్టాండ్ మీదుగా జెడ్పీ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. సిపిఐ, సిపిఎం, సిపిఐ(ఎంఎల్) మాస్, సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీని ఉద్దేశించి సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు మాట్లాడుతూ జ్ఞానేష్కుమార్ ఎన్నికల అధికారిలా కాకుండా బిజెపి కార్యకర్తలా వ్యవహరించారని ఆరోపించారు. ఆయన నిర్వహించిన ఎన్నికల అన్నింటికి సంబంధించి పూర్తి స్థాయిలో విచారణ జరపాలని హేమంతరావు డిమాండ్ చేశారు. మోడీ ప్రజా మద్దతుతో గెలవలేక ఎన్నికల సంఘాన్ని తన గెలుపుకోసం వాడుకున్నారని ఆయన తెలిపారు. ఎన్నికల కమిషనర్గా మోడీ, అమిత్షు తమ ఏజెంటును నియమించుకున్నారన్నారు. కోట్లాది మంది ఓట్లను తొలగించడం ద్వారా ప్రజాస్వామ్య అస్థిత్వాన్ని ప్రశ్నార్థకంగా మార్చారని హేమంతరావు ఆరోపించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ బిజెపి ఓట్ల చోరీకి పాల్పడుతుందని ఓటర్ల జాబితాలో అవకతవకలు, ఈవిఎంలో చోటు చేసుకున్న మాయ బిజెపికి గెలుపుకు కారణమయ్యాయన్నారు. జ్ఞానేష్ కుమార్ పదవిలో ఉండటానికి అనర్హుడని తక్షణమే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ శ్రేణులు ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేస్తున్నాయని ఈ పోరాటంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిలా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, మాజీ శాసన సభ్యులు గుమ్మడి నర్సయ్య, న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, ప్రత్యామ్నాయ పౌర సమాజం బాధ్యులు గోపగాని శంకర్రావు తదితరులు ప్రసంగించగా సిపిఐ జిల్లా కార్యదర్శి



దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, ఎస్. జానిమియా, ఏపూరి లతాదేవి, సిద్ధినేని కర్ణకుమార్, కాంగ్రెస్ నాయకులు పోట్ల నాగేశ్వరరావు, కొండబాల కోటేశ్వరరావు, రాయల నాగేశ్వరరావు, సుడా ఛైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, తుంబూరు దయాకర్రెడ్డి, తుమ్మల యుగంధర్, కట్ల రంగారావు, సిపిఎం నాయకులు కళ్యాణం వెంకటేశ్వర్లు, వై. విక్రం, యర్రా శ్రీనివాస్, మాస్లైన్ నాయకులు ఆవుల అశోక్, జన సమితి నాయకులు గోపగాని శంకర్రావు, కాంగ్రెస్ నాయకురాలు దొబ్బల సౌజన్య, బచ్చలకూరి నాగరాజు, బాలాజీ నాయక్, సిపిపి బాధ్యులు కాకి భాస్కర్, విజయ్, యువజన విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# ఎస్పీ చేతుల మీదుగా కఠిన సేవ పథకం అందుకున్న సీఐ వెంకటేశ్వర్లు

**పినపాక, అక్టోబర్ 08(జనంసాక్షి):** పినపాక మండలం ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు కఠిన సేవ పథకాన్ని అందుకున్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ చేతుల మీదుగా సీఐ వెంకటేశ్వర్లు ఈ పథకాన్ని స్వీకరించారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ, పోలీస్ శాఖకు అందించిన సేవలను గుర్తిస్తూ ఈ పథకాన్ని అందజేశారు. కఠిన పరిస్థితుల్లోనూ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో సీఐ వెంకటేశ్వర్లు కీలకంగా వ్యవహరించారని ఎస్పీ కొనియాడారు. పోలీస్ శాఖలో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ సీఐ వెంకటేశ్వర్లును అభినందించారు. ఉన్నతాధికారుల నుంచి గుర్తింపు పొందడం పట్ల సీఐ వెంకటేశ్వర్లు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని సీఐ వెంకటేశ్వర్లుకు అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మీ పిల్లలను చేర్పించండి

**ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి**

**సర్పంచ్ ఇడెం రాధా శ్రీనివాస్**



**రామన్నపేట, అక్టోబర్ 8 (జనంసాక్షి):** ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని సర్పంచ్ ఇడెం రాధా శ్రీనివాస్ సూచిం చారు. గురువారం మండలంలోని వెల్లంకి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థు లకు తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న బూట్లు, సాక్స్ లను సర్పంచ్ ఇడెం రాధా శ్రీనివాస్, ఏ ఏ పి సి చైర్ పర్సన్ పులగం సులోచన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేద,బడుగు బలహీన వర్గాల పిల్లల అభివృద్ధి కొరకు మన తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇడెం స్వరూప ట్రస్ట్ చైర్మన్ ఇడెం శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు పల్లె మోహన్ రెడ్డి,ఉపాధ్యాయులు ఇట్టె సోమిరెడ్డి , ఉయ్యాల బిక్షమయ్య, దూదిగామ సువర్ణ, మందుగుల వెంకటయ్య, కొసనం మాధవి తదితరులు పాల్గొన్నారు.

# పశువులతో వెళ్తున్న మినీ వ్యాన్కు అడ్డుకట్ట

**- పట్టపగలే తొమ్మిది పశువుల తరలింపు..**

**- సేవా వాహిని సభ్యుల అప్రమత్తత..**



**భద్రాచలం అక్టోబరు 08 (జనంసాక్షి)** భద్రాచలం పట్టణంలో పట్టపగలే మినీ వ్యాన్లో పశువులను తరలిస్తున్న ఘటన కలకలం రేపింది. సుమారు తొమ్మిది పశు వులను అనుమానాస్పదంగా తరలిస్తున్న మినీ వ్యాన్ను లక్ష్మీనరసింహ నృసింహ సేవా వాహిని సభ్యులు అడ్డుకున్నారు. స్థానిక బ్రిడ్జి రోడ్డు చెక్పోస్టు వద్ద గురువారం పశువులతో వెళ్తున్న మినీ వ్యాన్ను ఆలయ అర్చకులు కృష్ణచైతన్య గమనించారు. అనుమానం రావడంతో వెంటనే వాహనాన్ని నిలిపి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని మినీ వ్యాన్ను అదుపులోకి తీసుకున్నారు. వ్యాన్లో ఉన్న పశువులను పోలీస్స్టేషన్కు తరలించి, వాటిని తరలిస్తున్న తీరుపై విచారణ చేపట్టారు. పశువుల తరలింపునకు సంబంధించిన అనుమతులు, పత్రాలు తదితర అంశాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు పోలీసుల విచారణ అనంతరం వెల్లడికానున్నాయి.

# గోపయ్య కుటుంబానికి పరామర్శ

**మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి**





**బూర్గంపహాడ్ అక్టోబరు 08 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం కృష్ణసాగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీకి చెందిన అంతోటి గోపయ్య అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ముసలమడుగు సర్పంచ్ పూనెం సురేంద్ర, కృష్ణసాగర్ సర్పంచ్ తాటి వాణి, ఉపసర్పంచ్ భూక్య మోహన్రావు పరామర్శించారు. ఈ సందర్భంగా పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి గోపయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. గోపయ్య మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో ఇరు గ్రామపంచాయతీల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లి ఆలయంలో రావి-వేప చెట్లు పునఃస్థాపన మహోత్సవం

## ముక్తవి ట్రస్ట్ కు అభినందనలు..



**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 08(జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, జగన్నాథపురం గ్రామ సమీపంలో వెలసిన శ్రీ పెద్దమ్మతల్లి దేవస్థానం (పెద్దమ్మగుడి) నందు అనేక సంవత్సరాలుగా భక్తుల విశ్వాసానికి ప్రతీకగా ఉన్న పవిత్రమైన రావి-వేప చెట్లు ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నేలకొరిగిన విషయం తెలిసిందే. భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని, దాతలు ముక్తేవి గిరీష్-హర్షిణి దంపతుల సహకారంతో కడియం నుండి సుమారు 14 సంవత్సరాలు వయస్సు కలిగిన నూతన రావి-వేప చెట్లను పునఃస్థాపించి, పునఃప్రతిష్ఠ మహోత్సవాన్ని గురువారం శ్రీ పెద్దమ్మతల్లి దేవస్థానం ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, నూతనంగా పునఃస్థాపించిన రావి-వేప చెట్లకు పునఃప్రతిష్ఠ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో భక్తులు, దాతలు, స్థానిక ప్రజలు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు మాట్లాడుతూ, భక్తుల విశ్వాసానికి ప్రతీకగా ఉన్న పవిత్ర వృక్షాలను తిరిగి పునఃస్థాపించడం ఆనందంగా ఉందని, ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు శ్రీ ముక్తేవి గిరీష్-హర్షిణి దంపతులకు దేవస్థానం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి షాబీర్ పాషా , సిపిఐ రాష్ట్ర నాయకులు ముత్యాల విశ్వనాథం , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి , టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి నాగ సీతారాములు , రాష్ట్ర రైతు సంఘం నాయకులు కనగాల అనంత రాములు , డిజె వైఎం జిల్లా అధ్యక్షులు జే మోహన్ కృష్ణ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రీజనల్ అథారిటీ కన్వీనర్ బాదర్ల జోషి కుమార్ , దేవస్థానం మాజీ చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు , జగన్నాథపురం గ్రామ సర్పంచ్ బానోతు అనిత , కేశవాపురం గ్రామ సర్పంచ్ బానోతు శ్రీదేవి , మరియు కొత్తగూడెం జిల్లా కార్పొరేటర్లు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రామాలయం నూతన ఈవోగా మరింగంటి శరత్ చంద్ర బాధ్యతల స్వీకరణ



**హుజూర్నగర్, అక్టోబర్ 8 (జనంసాక్షి):** హుజూర్నగర్ రామాలయం నూతన ఈవోగా మరింగంటి శరత్ చంద్ర గురువారం బాధ్యతలు స్వీకరించారు. గత పదేళ్ల సేవలందించిన గుజ్జుల కొండారెడ్డి బదిలీపై కల్లేపల్లి ఈవోగా వెళ్లనున్నారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్టీలు, అర్చకులు, సిబ్బంది ఆయనను శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు. అనంతరం నూతన ఈవోగా బాధ్యతలు స్వీకరించిన మరింగంటి శరత్ చంద్రకు ఘన స్వాగతం పలికి అభినందించారు. పాత ఈవో నుంచి నూతన ఈవో బాధ్యతలు స్వీకరించారు. ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సేవలందించేందుకు సమన్వయంతో పని చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు, స్థానాచార్యులు ముడంబ రామకృష్ణమా చార్యులు, ముడంబ జగన్నాథాచార్యులు, శ్రీనివాసా చార్యులు, అర్చకులు భాస్కరాచార్యులు, మురళీకృష్ణమాచార్యులు, బూరుగడ్డ ఈవో లక్ష్మణరావు, లింగగిరి ఈవో కొండారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈసీ జ్ఞానేష్ కుమార్ గద్దె దిగాల్సిందే

- బీజేపీ ఏజెంట్‌గా మారిన ప్రధాన ఎన్నికల కమిషనర్
- ఈవీఎంల గోల్‌మాల్, ఓట్ల చోరీకి ఆయనే బాధ్యుడు
- ఖమ్మంలో ఇండియా కూటమి ఉగ్రరూపం.. దద్దరిల్లిన నగరం
- డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ ధ్వజం

**ఖమ్మం, (జనంసాక్షి) :**

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజ్యాంగ వ్యవస్థలను నాశనం చేస్తూ బీజేపీ తొత్తుగా వ్యవహరిస్తున్నారని, ఆయన తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ఇండియా కూటమి నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్ నుంచి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు ఇండియా కూటమి ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ హోరెత్తింది. డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ ప్రదర్శనలో కూటమి శ్రేణులు కేంద్ర ప్రభుత్వానికి, ఎన్నికల కమిషన్‌కు వ్యతిరేకంగా మిన్నంటేలా నినాదాలు చేశాయి. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన బహిరంగ సభలో నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ నిప్పులు చెరిగారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన ఎన్నికల కమిషనే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా ఓట్ల దొంగతనం, జాబితాల్లో అక్రమాలు, ఈవీఎంలపై ప్రజల్లో తలెత్తుతున్న తీవ్ర అనుమానాలకు జ్ఞానేష్ కుమారే ముమ్మాటికీ సూత్రధారి అని ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ఎండగడుతున్నట్లుగా.. ఓట్ల చోరీకి పాల్పడుతున్న కమిషనర్ ఆ కుర్చీలో కూర్చునే నైతిక హక్కును కోల్పోయారని, వెంటనే వైదొలగాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ఇండియా కూటమి అలుపెరగని పోరాటం సాగిస్తుందని తేల్చిచెప్పారు.





**రబ్బర్ స్టాంప్‌లా ఈసీ**

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న కేంద్ర ఈసీ తీరును క్షమించేది లేదని కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి అన్నారు. రాజ్యాంగబద్ధ సంస్థలను కేంద్రం కనుసన్నల్లో పెట్టుకుందని, కమిషనర్ రబ్బర్ స్టాంప్‌లా మారారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి భాగం హేమంతరావు దుయ్యబట్టారు. ఓట్ల దొంగతనానికి స్వయంగా ఈసీయే తెరతీసిందని, జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. అంబేద్కర్ ఆశయాలను సమాధి చేస్తున్న ఈసీ తీరుపై ప్రజాపోరాటం ఆగదని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి నర్సయ్య హెచ్చరించారు. ఈవీఎంలపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిందని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నేతలు ఆవునూరి మధు విమర్శించగా, ప్రజాస్వామ్య రక్షణ కోసం ఎంతటి త్యాగాలకైనా సిద్ధమని టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు గోపగాని శంకర్ స్పష్టం చేశారు. ఈ నిరసన ప్రదర్శనలో మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కాంగ్రెస్ రాష్ట్ర నేతలు తుమ్మల యుగంధర్, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, మంత్రి పొంగులేటి క్యాంపు ఇంఛార్జ్ దయాకర్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, కిసాన్ కాంగ్రెస్ నేత బానోత్ బాలాజీ నాయక్, ఒబీసీ సెల్ నేత వడ్డేబోయిన నరసింహారావు, యూత్ కాంగ్రెస్ నేత యడ్లపల్లి సంతోష్ సహా ఇండియా కూటమి అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో కదంతొక్కారు.





## శరన్నవరాత్రి ఉత్సవాలకు అధికారులకు ఆహ్వానం

**భద్రాచలం అక్టోబరు 08 (జనంసాక్షి)**

భద్రాచలంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో ఈ నెల 11 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలకు అధికారులు హాజరుకావాలని ఆలయ కమిటీ ఆహ్వానించింది. ఈ మేరకు గురువారం భద్రాచలం సబ్‌కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డీఎస్పీ అరుణ్‌కుమార్ లను ఆలయ కమిటీ చైర్మన్ మాగాపు రాజు ఆధ్వర్యంలో కలిసి ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ సందర్భంగా అధికారు లను సన్మానించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందించారు. అలాగే తహసీల్దార్ టి.రవి, సీఐ సట్ల రాజు, ఎస్సైలు రామకృష్ణ, తిరుపతిలకు కూడా ఉత్సవాల ఆహ్వాన పత్రికలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ఎస్.శేషయ్య, ప్రధాన అర్చకులు విశ్వనాథ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## కెప్టెన్ బంజరాలో ముమ్మరంగా తాగునీటి పైప్‌లైన్ పునరుద్ధరణ పనులు

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సర్పంచ్ ఆరేం అచ్చమ్మ చొరవ!

కెప్టెన్ బంజరాలో ముమ్మరంగా తాగునీటి పైప్‌లైన్ పునరుద్ధరణ పనులు..

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సర్పంచ్ ఆరేం అచ్చమ్మ చొరవ!



**కామేపల్లి అక్టోబర్ 8 జనంసాక్షి:**

మండల పరిధిలోని కెప్టెన్ బంజరా గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి కష్టాలను శాశ్వతంగా తీర్చేందుకు గ్రామ పంచాయతీ పాలకవర్గం నడుం బిగించింది. గ్రామ సర్పంచ్ ఆరేం అచ్చమ్మ నేతృత్వంలో గ్రామంలో దీర్ఘకాలంగా నిరుపయోగంగా మారి, తీవ్రంగా దెబ్బతిన్న పాత నీటి పైప్‌లైన్‌ను పూర్తిస్థాయిలో తొలగించి, వాటి స్థానంలో నూతన పైప్‌లైన్ వ్యవస్థను వేగవంతంగా ఏర్పాటు చేశారు. రాబోయే రోజుల్లో గ్రామస్తులకు ఎలాంటి నీటి ఎద్దడి తలెత్తకుండా, మంచినీటి సరఫరాను మరింత మెరుగుపరిచేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించారు. ప్రజల ఇబ్బందులను ఎప్పటికప్పుడు గుర్తి స్తూ, సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపడుతున్న సర్పంచ్ ఆరేం అచ్చమ్మ కార్యాచరణపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి విజయతో పాటు పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రముఖులు మరియు పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

## రామన్నగూడెం లో బోల్తా పడిన లారీ



**జాజిరెడ్డిగూడెం మండల అక్టోబర్ 08 (జనంసాక్షి):**

జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెం గ్రామ బస్టాప్ సమీపంలో సూర్యాపేట జనగాం 365 బీ జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామున బొగ్గు లోడుతో ప్రయాణిస్తున్న లారీ గోదావరిఖని నుండి మేళ్లచెరువుకు వెళుతూ రామన్నగూడెం సమీపంలో టైరు పంచర్ కావడంతో లారీ అదుపుతప్పి రోడ్డు మధ్యలో ఉన్న రెయిలింగ్ మీదికి దూసుకుపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ కు స్వల్ప గాయాలు అయ్యాయి.

## వార్డు సభ్యుల ఫోరం మండల కన్వీనర్ గా బేతాళ బాలనర్సింహ ఎన్నిక



**బొమ్మలరామారం అక్టోబర్ 8(జనంసాక్షి)**

తెలంగాణ వార్డు సభ్యుల ఫోరం మండల కన్వీనర్ గా బొమ్మలరామారం వార్డు సభ్యుడు బేతాళ బాల నర్సింహా ఎంపికయ్యారు. నియామక పత్రని సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గణగాని రమేష్ గురువారం అందచేసారు. ఈ సందర్భంగా బేతాళ బాలనర్సింహా మాట్లాడుతూ తనను మండల కన్వీనర్ గా ఎంపిక చేసిన రాష్ట్ర అధ్యక్షురాలు, వర్కింగ్ ప్రెసిడెంట్ లకు కృతజ్ఞతలు తెలిపారు. నా మీద పెట్టిన బాధ్యతను సద్వినియోగం చేసుకొని మండలం లోని వార్డ్ సభ్యుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎచిఈఆ రాష్ట్ర సలహాదారులు మచ్చ పాండు గౌడ్, రాష్ట్ర లీగల్ సెల్ అందే రవికుమార్, స్టేట్ సోషల్ మీడియా శ్రీరంగం సాగర్ గారు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైంది

- రాహుల్, ప్రియాంక గాంధీల అరెస్టుకు నిరసనగా మణుగూరులో ఆందోళన
- ధర్నా, రాస్తారోకోలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..

**మణుగూరు, అక్టోబర్ 08 (జనంసాక్షి):**

ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద ఓటర్ల జాబితా సవరణ అంశంపై నిరసన వ్యక్తం చేస్తూ కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, ఎంపీ రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా తదితర ప్రతిపక్ష ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటనకు నిరసనగా మణుగూరులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిం చారు. గురువారం మణుగూరు అంబేద్కర్ సెంటర్‌లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతి రేకంగా నినాదాలు చేశారు. అనంతరం పట్టణం లో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని పార్టీ శ్రేణులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ, ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని అన్నారు. ఓటర్ల జాబితా కు సంబంధించిన అంశాలపై ప్రతి పక్షాలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం స్పష్టత ఇవ్వాలని కోరారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు పూర్తి విశ్వాసం కలిగేలా పారదర్శకత పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ఢిల్లీలో ప్రజాస్వామ్యబద్ధం గా నిరసన వ్యక్తం చేస్తున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాతో పాటు ప్రతిపక్ష ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకోవడంపై కాంగ్రెస్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజల ఓటు హక్కు రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పీరినాకి నవీన్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కురం రవి ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, సర్పంచులు, ఉపసర్పం చులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల, పట్టణ నాయకులు, అనుబంధ సంఘా ల నాయకులు, ఐ ఎన్ టి యు సి నాయకులు, లారీ యూనియన్ ప్రతినిధులు, బొగ్గు ముఠా కార్మికులు, గుమాస్తాల సంఘం నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకు లు, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థినుల సందడితో బతుకమ్మ సంబరాలు



**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 8 (జనం సాక్షి):**

మండలంలోని దేశ్‌ముఖి గ్రామంలో గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ప్రిపరేటరీ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్‌లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ పాటలు, ఆటలు, నృత్యాలతో సందడి చేశారు. కళాశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. కె. శ్రీలత, వైస్ ప్రిన్సిపాల్ డి. కృష్ణవేణి, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా పోషణ మాసోత్సవాలు

**○పోషక ఆహారం గురించి అద్భుత ప్రదర్శన**
**○ఆకట్టుకున్న వివిధ రకాల వంటకాలు, ఈవెంట్లు**
**○అభినందనలు తెలిపిన పలువురు ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు**







**బోనకల్, అక్టోబర్ 08 ,( జనంసాక్షి):** మధిర ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని బోనకల్ సెక్టార్ లోని అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో పోషణ మాసం సందర్భంగా బోనకల్ మండల కేంద్రంలోని రైతు వేదిక నందు గురువారం మండల స్థాయి పోషణ మహోత్సవాన్ని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తల్లి, పిల్లలకు, కిశోర బాలికలకు పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అదేవిధంగా కిశోర బాలికలకు రక్తహీనత గురించి మండల వైద్య అధికారులతో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ కృష్ణ శ్రీ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ,పిల్లలు అంగన్వాడి కేంద్రాలను ఉపయోగించుకొని పోషకాహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు ,చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించి పిల్లల తల్లులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అంగన్వాడీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అలాగే ఏ సి డి పి ఓ షకీరా బేగం మాట్లాడుతూ పౌష్టికాహారం తోనే ఆరోగ్యంగా ఉంటారని సరియైన పోషకాలు అందిస్తే జ్ఞాపక శక్తి పెరుగుతుందని అన్నారు. ప్రతి సంవత్సరం నెల రోజులపాటు పోషణ్ అభియాన్ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఆహారంలో పోషకవిలువలు లోపిస్తే,పిల్లల శారీరక ఎదుగుదల సరిగ్గా ఉండదని, రక్తహీనత(ఎనిమియా) లాంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని,మహిళా శిశు ఆరోగ్య వికాసం సరిగ్గా ఉండదని, ఆకుకూరల్లో అన్ని రకాల పోషకాలు లభిస్తాయని, ఆహారం ద్వారా సరియైన పోషకాలు లభిస్తాయన్నారు. పూర్వం పెరట్లో ప్రకృతి సేద్యంతో పండిన కూరగాయలను తినేవారని వారు గుర్తు చేశారు.పౌష్టికాహారం అందరికీ అందాలన్నదే ఉత్సవాల ఉద్దేశ్యం అని అన్నారు. సరియైన పోషకాలు గ్రహించి అన్ని రకాల పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చని అన్నారు. పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి వారికి అంగన్వాడీ కేంద్రంలో లభించే బాలమృతం ప్లస్ ను ఎంత మోతదులో వాడాలో వారి తల్లి దండ్రులకు వివరించారు . అంగన్వాడీ లో బాలింతలకు అందుతున్న సేవలను వినియోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రసన కార్యక్రమాన్ని సిడిపిఓ కృష్ణ శ్రీ ప్రారంభించారు. గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాన్ని ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా చిన్నారులచే అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా అయిదుగురు గర్భిణీలకు శ్రీమంతం నిర్వహించగా ముష్టికుంట్ల సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు చీరలను అందజేశారు. అనంతరం తల్లులు ,బాలింతలకు పిల్లలలో పోషకాహార అలవాట్లపై అవగాహన కల్పించారు. అనంతరం బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ చేతుల మీదుగా అన్న ప్రసన్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాలలో పోషణ మహోత్సవాలను నిర్వహించామని తెలిపారు. మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పోషక ఆహారాన్ని క్రమము తప్పకుండా అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. బాలింతలకు పొందుతున్న సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలను చిన్నారుల తల్లిదండ్రులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణకై కుటుంబాలలో అవగాహన పెంచేందుకు అంగన్వాడీ తప్పక కృషి చేయాలని అన్నారు. తొలుత కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ షకీరా బేగం, మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, ఎంపీడీవో రురావత్ రమాదేవి, బోనకల్ సర్పంచ్ బానోత్ జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ, ముష్టికుంట సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు పంతంగి రమాదేవి, కొండ సుజాత, ఏఎన్ఎం సరస్వతి, వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్లు , ఆయాలు, ఆశా కార్యకర్తలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో తండ్రీకూతురికి గాయాలు

కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్08 (జనం సాక్షి):
అతివేగంగా వచ్చిన ఒక ట్రాలీ ఆటో ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి బలంగా ఢీకొట్టిన ప్రమాదంలో తండ్రీకూతుళ్లు తీవ్రంగా గాయపడిన సంఘటన పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బూర్గంపాడు మండలం ఉప్పుసాక గ్రామానికి చెందిన సలవాది ప్రవీణ్ కుమార్ (37) ప్రైవేట్ డోడ్లా డెయిరీలో పనిచేస్తున్నారు. ఆయన ప్రతిరోజూ తన ఐదేళ్ల కుమార్తె సలవాది శ్రీ అన్వితను టూవీలర్ (టూ 28 ఏ 4182) పై బడికి తీసుకెళ్లి తిరిగి ఇంటికి తీసుకువస్తుంటారు.ఈ క్రమంలో ఈ నెల 5వ తేదీ మధ్యాహ్నం సుమారు 12:50 గంటల సమయంలో కుమార్తెతో కలిసి ద్విచక్రవాహనంపై ఇంటికి తిరిగి వెళ్తుండగా, బసవతారక కాలనీ సమీపంలోని యాష్ బ్రిక్స్ ఫ్యాక్టరీ వద్దకు రాగానే వెనుక నుంచి అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చిన ట్రాలీ ఆటో (ంఖ 39 చిఒ 8677) వీరి వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తండ్రీకూతుళ్లు ఇద్దరూ రోడ్డుపై గాయాలతో పడిపోయారు.అటుగా వెళ్తున్న ఆటో డ్రైవర్ కొట్టే శ్రీనివాస్ వెంటనే స్పందించి బాధితులను రక్షించారు. ఈ ప్రమాదంలో ప్రవీణ్ కుమార్‌కు స్వల్ప గాయాలవ్వగా, చిన్నారి శ్రీ అన్విత తల కుడివైపు తీవ్ర రక్తగాయమైంది. వెంటనే ఆమెను పాల్వంచలోని కోరా (ఖాఖీం) ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం ఖమ్మంలోని ఆరోగ్య ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదానికి కారణమైన ఆటో డ్రైవర్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పెద్దవేగి మండలం వేగువాడ గ్రామానికి చెందిన కొనకళ్ల నవీన్ కుమార్‌గా గుర్తించారు. గాయపడిన వారికి చికిత్స అందించడంలో బిజీగా ఉండటం వల్ల ఘటనపై బాధితుడి అన్న, హెచ్‌డీఎఫ్‌సీ (ఊఆఈఅ) బ్యాంక్ మేనేజర్ సలవాది సురేంద్రబాబు గురువారం పాల్వంచ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై సురేష్ తెలిపారు.



# వీధి వ్యాపారులకు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలి

**○ రీ సర్వే పనులను గడువులోగా పూర్తి చేయాలి ○ సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట**

**భద్రాచలం అక్టోబరు 08 (జనంసాక్షి)**
వీధి వ్యాపారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, అర్హత మేరకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట అధికారులను ఆదేశించారు. గురువారం భద్రాచలం పాత కూరగాయల మార్కెట్‌ను సందర్శించిన ఆయన అక్కడి దుకాణదారులు, వీధి వ్యాపారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. మార్కెట్‌లో తాగునీరు, పారిశుధ్యం, మరుగుదొడ్లు, ఎండ నుంచి రక్షణకు షెడ్లు వంటి మౌలిక సదుపాయాలను పరిశీలించిన సబ్ కలెక్టర్.. వ్యాపారులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెన్షన్లు, రేషన్ కార్డులు తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన వారు వాటిని సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం తన చాంబర్‌లో తహసీల్దార్లు, మండల సర్వేయర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా కొనసాగుతున్న రీ సర్వే పనుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. అధికారిక మార్గదర్శకాలకు అనుగుణంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా రీ సర్వే పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం తహసీల్దార్ రామకుమార్, దుమ్ముగూడెం తహసీల్దార్ అశోక్‌కుమార్‌తో పాటు ఇతర మండలాల తహసీల్దార్లు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సహకారంతోనే భూములు సస్యశ్యామలం

**సీతారామ ప్రాజెక్టు భూసేకరణపై కామేపల్లిలో రైతులతో సమావేశం**



**కామేపల్లి, అక్టోబర్ 8 జనంసాక్షి:** సీతారామ ప్రాజెక్టు నిర్మాణానికి రైతులందరూ సహకరించి భూములను సస్యశ్యామలం చేసేందుకు ముందుకు రావాలని సీతారామ ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సదానందం కోరారు. గురువారం మండల పరిధిలోని ముచ్చర్ల, జాస్తిపల్లి, కామేపల్లి పంచాయతీల్లో ప్రాజెక్టు భూసేకరణపై రైతులతో ప్రత్యేక అవగాహన సమావేశాన్ని నిర్వహించారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం ?2,000 కోట్ల భారీ వ్యయంతో ఈ సీతారామ ప్రాజెక్టును నిర్మిస్తోందని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఒక్క కామేపల్లి మండలంలోనే దాదాపు 10 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని, ఇందుకోసం మండలంలో 100 ఎకరాల భూసేకరణ కార్యక్రమాన్ని చేపట్టామని వివరించారు. భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన సాధారణ ధర కంటే ఎక్కువ మొత్తాన్ని చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. అలాగే భూముల్లో ఉన్న బావులు, విలువైన చెట్లకు సైతం లెక్కించి అదనంగా పరిహారం అందిస్తామని స్పష్టం చేశారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రాజెక్టు నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డీఈ మోతీలాల్, తహసీల్దార్ శ్రీనివాసరావు, స్థానిక సర్పంచులు లూసీ, బుల్లి, నాగమణి తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# గోదావరిలో దూకిన యువకుడు అర్ధరాత్రి ప్రాణాలు కాపాడిన పోలీసులు

**- ఒడ్డుకు చేర్చిన సీఐ రాజు, గజ ఈతగాడు ప్రసాద్**

**భద్రాచలం అక్టోబరు 08 (జనంసాక్షి)**
గోదావరి బ్రిడ్జిపై నుంచి నదిలోకి దూకిన ఓ యువకుడిని భద్రాచలం పోలీసులు అర్ధరాత్రి సమయంలో సురక్షితంగా కాపాడారు. దుమ్ముగూడెం మండలం గోవిందపురానికి చెందిన జంపన్న (20) బుధవారం రాత్రి మద్యం మత్తులో గోదావరిలోకి దూకాడు. నీటిలో పడిన వెంటనే స్పృహ కోల్పోయిన అతడు ప్రవాహానికి కొట్టుకెళ్లి మధ్యలోని ఇసుక దిబ్బపై చిక్కుకుపోయాడు. అర్ధరాత్రి రెండు గంటల సమయంలో స్పృహలోకి వచ్చిన జంపన్న కేకలు వేయడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన భద్రాచలం సీఐ రాజు సంఘటనా స్థలానికి చేరుకుని గజ ఈతగాడు కరుకు ప్రసాద్ సహాయంతో పడవలో నదిలోకి వెళ్లి యువకుడిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. అనంతరం జంపన్నను భద్రాచలం ఏరియా వైద్యశాలకు తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చి ఇంటికి పంపించారు. అర్ధరాత్రి సమాచారం అందిన వెంటనే స్పందించి యువకుడి ప్రాణాలను కాపాడిన సీఐ రాజు, గజ ఈతగాడు ప్రసాద్‌ను స్థానికులు అభినందించారు.

# మహిళా రైతులు ఇంటి పంటలను సాగు చేయాలి



**కామేపల్లి అక్టోబర్ 8 జనం సాక్షి :**
మహిళా రైతులు ఇంటి పంటలను సాగు చేయాలని కామేపల్లి ఏ ఓ బి తారాదేవి అన్నారు. గురువారం కామేపల్లి రైతు వేదికలో ఆత్మా ఆధ్వర్యంలో మహిళా రైతులకు పంటల సాగుపై శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సహజ వ్యవసాయం చేసేందుకు రైతులు కషాయాల తయారీ చేయడంతో పాటు వినియోగించే పద్ధతులపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఇంటి తోట, భూసార పరిరక్షణ నిర్వహణ, ఎల్‌నినో పరిస్థితుల్లో రబీ పంటల సాగు, జీవామృతం తయారీపై ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ లు అరుణ జ్యోతి, నారాయణరావు, ఏపిఎం వెంకటరామారావు, సీసీ లు సరోజిని, చైతన్య, ఏ ఈ ఓ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఇళ్ల స్థలాలకు పంపిణీ చేయాలని తహసీల్దార్ కార్యాలయంలో వినతి

జాజిరెడ్డిగూడెం మండల **అక్టోబర్ 8 (జనంసాక్షి)**
కాసర్లపహాడ్ గ్రామంలో ఎస్సీకాలనీ వాసులకు కేటాయించిన 12ఎకరాల భూమికి సంబంధించి ఇళ్ల స్థలాలకు పంపిణీ చేయాలని కోరుతూ గురువారం కాలనీవాసులు అర్వపల్లిలో నాయబ్ తహసీల్దార్ సమ్మెట అశ్వినికి వినతిపత్రం అందజేశారు. ఇళ్ల స్థలాలతో పాటు కమ్యూనిటీ హాల్, యువజన సంఘాలకు భవనాల నిర్మాణం కోసం స్థలాలను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో కాలనీ వాసులు ఓగోటి లింగయ్య, చెరుకు తిరుపతయ్య, మచ్చ సైదులు, మచ్చ శ్రీను, మహేష్, నాగార్జున, వి.మహేష్, అంతయ్య, నరేష్ పాల్గొన్నారు.

## అర్వపల్లిలో కాంగ్రెస్ అద్వర్యంలో రాస్తారోకో



జాజిరెడ్డిగూడెం మండల **అక్టోబర్ 8 (జనంసాక్షి)**
న్యూఢిల్లీలో రాహుల్ గాంధీ అరెస్ట్ ను నిరసిస్తూ, సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ అర్వపల్లిలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం రాస్తారోకో చేసి సీఈసీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపల్లి మధుకర్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి వేల్పుల రమేష్, బీరవోలు విక్రంరెడ్డి, కె. అవిలయ్య, జలేందర్, దల్వాయి శ్రీధర్, సర్పంచ్ విద్యాసాగర్, పూర్ణచంద్రా రెడ్డి, విక్రం, సురేష్, మనోహర్, కృష్ణమూర్తి, అంజి, రాము, యాదగిరి, మహేష్, నర్సయ్య, లింగరాజు, మధు, జానీ, సైదులు, సుదర్శన్, రాహుల్, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# అర్వపల్లిలో బతుకమ్మ ఉత్సవాలకు ఏర్పాట్లు

జాజిరెడ్డిగూడెం మండల **అక్టోబర్ 8 (జనంసాక్షి)**
బతుకమ్మ ఉత్సవాల దృష్ట్యా అర్వపల్లి శివారులోని కొత్తకుంట వద్ద ఇప్పటికే బతుకమ్మ వేదికను నిర్మించారు. ఈ వేదిక వెంట ఉన్న కంపచెట్లు, చెత్తను గత రెండు రోజులుగా జేసీబీతో శుభ్రం చేయిస్తున్నారు. సీసీతో నిర్మించిన వేదిక చుట్టూ మట్టిపోసి చదును చేయించారు. అలాగే మహిళలు బతుకమ్మలను కుంటలో వదలడానికి ఏర్పాట్లు చేశారు. ఈ బతుకమ్మ ఉత్సవాల కోసం మహిళలకు ఏ ఇబ్బందులు ఎదురుకాకుండా గ్రామ పంచాయతి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్ తెలిపారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.




## సైజుల ప్రకారంగానే విద్యార్థులకు షూస్ పంపిణీ చేస్తున్నాం

### మండల విద్యాశాఖ అధికారి, లింగయ్య



**తుంగతుర్తి అక్టోబర్ 8 (జనంసాక్షి)**
ప్రభుత్వం అందజేస్తున్న పాఠశాలల విద్యార్థులకు వారి పాదం సైజు ప్రకారంగానే షూస్ పంపిణీ చేస్తున్నట్లు తుంగతుర్తి మండల విద్యాశాఖ అధికారి బోయిన లింగయ్య అన్నారు, గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేసిన షూ సైజులలో తేడాలు ఉండి విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని పత్రికలో వచ్చిన వార్త కథనం పూర్తిగా అవాస్తవమని అన్నారు, విద్యార్థుల పాదం సైజులపై పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ముందస్తుగానే షూ పంపిణీ విషయంలో వారి సైజుల ఆధారంగా విద్యార్థులకు అందజేయాలని సూచనలు చేయడం జరిగిందని అన్నారు, సైజుల్లో హెచ్చుతగ్గులు ఉన్నట్లయితే తిరిగి వాటిని మండల కేంద్రంలో అందజేస్తే వారికి సరిపోయే సైజు కలిగిన వాటిని తెప్పించి ఇవ్వనున్నట్లు ముందుగానే సమాచారం ఇచ్చానని తెలిపారు,. మొదటిరోజు తుంగతుర్తి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు షూ తీసుకువెళ్లిన వెంటనే విద్యార్థులకు అందజేశారు. చాలా పాఠశాలల్లో 1,2 విద్యార్థులకు సరియైన సైజు రాకపోవడంతో అట్టి విద్యార్థులకు త్వరలో వారి సైజుల షూ తెప్పించి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

## గ్రామాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 8 (జనంసాక్షి):**



భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సారథ్యంలో మండలంలోని శివారెడ్డిగూడెం, ఇంద్రియాల, కప్రాయపల్లి గ్రామాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జూలూరు పీఏసీఎస్ చైర్మన్ కళ్లెం రాఘవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్ లు పాల్గొని స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ మక్తాల రమేష్‌గౌడ్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు మర్రి నరసింహారెడ్డి, సర్పంచులు బొక్క మల్లారెడ్డి, దిరావత్ వెంకటేష్ నాయక్, రాగిరి నర్మదా సత్యనారాయణ, ఉపసర్పంచులు చిలకల సంతోష్ యాదవ్, మార్గం వెంకటేష్, రేవల్లి అశోక్, ఆర్ఐ సుధాకర్‌రావు, సత్యనారాయణరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు వారాల రామచంద్రరెడ్డి, పాయిరాల లింగమ్మ, మాజీ ఉపసర్పంచ్ పడాల సతీష్‌చారి, ఉడతల సాయిరాం యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు పానుగంటి లింగస్వామి, మేకల రామకృష్ణారెడ్డి, బద్దం రాజేశ్వర్‌గౌడ్, మక్తాల గోవర్ధన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి ప్రాధాన్యం: ఎమ్మెల్యే బాలు నాయక్

### సీసీ రోడ్డుకు శంకుస్థాపన గ్రామ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం

**చింతపల్లి, అక్టోబర్ 08(జనంసాక్షి)**
చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శంకుస్థాపన చేశారు.(విబిజిఆర్ఎఎంజి)
ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో చేపట్టనున్న ఈ రోడ్డు నిర్మాణంతో గ్రామస్థులకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మెరుగైన రహదారి సౌకర్యాలు ప్రజల దైనందిన జీవనానికి ఎంతో అవసరమన్నారు. రైతులు, విద్యార్థులు, ప్రజలు, వాహనదారులు సురక్షితంగా రాకపోకలు సాగించేలా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను అర్హత ఉన్న ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు వినియోగిస్తూ అన్ని వర్గాలకు మౌలిక వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. గ్రామాల్లో మిగిలిన మౌలిక వసతుల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే బాలు నాయక్ పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో దొంతం అలివేలు సంజీవరెడ్డి, జాటావత్ హరినాయక్, ముచర్ల గిరి, ఎరుకల వెంకటయ్య గౌడ్, కొండూరు పవన్ కుమార్, గ్రామ సర్పంచ్ అనంతుల శ్రీను గౌడ్, దాసు, అంగిరేకుల నాగభూషణం, వాంకుడోత్ రవి నాయక్, మాస భాస్కర్, జంగిటి నర్సింహా, యాచారపు యాదిగౌడ, గుండ్లపల్లి నర్సిరెడ్డి, కాయితి జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, గుణమోని కొండల్ యాదవ్, మహ్మద్ ఖలీల్, అధికారులు, మార్కెట్ డైరెక్టర్లు, మండలంలోని సర్పంచులు, ఉపసర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..





## రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా దిష్టిబొమ్మ దగ్ధం

**రామన్నపేట అక్టోబర్ 8 (జనంసాక్షి):**



ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా కోరుతూ నిరసన కార్యక్రమానికి వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ గురువారం రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలో సుభాష్ సెంటర్ వద్ద ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పున్న జగన్మోహన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ పూస బాలకిషన్, అబ్రహం కుమార్, గుత్తా నర్సిరెడ్డి, , వనం చంద్రశేఖర్, ఎండీ అక్రమ్, అంజిరెడ్డి, ఎండీ నాసర్, శంబాల వెంకన్న, కోట సుధాకర్, బొడ్డు సురేందర్‌రావు, అయ్యాడపు నర్సిరెడ్డి, లింగారెడ్డి, ఇనాయత్ బేగ్, జానీ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బీబీనగర్ కిడ్స్ కింగ్డమ్ గ్రామర్ హైస్కూల్ కు డైనమిక్ స్కూల్ అవార్డు

#### సౌత్ ఇండియా ఎడ్యుకేటర్స్ సమ్మిట్ ల 34 ఏళ్ల సేవకు గుర్తింపు

**బీబీనగర్ (జనంసాక్షి):**




ఎడ్యుకేషన్ న్యూస్ నెట్ వర్క్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని హైటెక్ సిటీ లో నిర్వహించిన సౌత్ ఇండియా ఎడ్యుకేటర్స్ సమ్మిట్ లో బీబీనగర్ కు చెందిన కిడ్స్ కింగ్డమ్ గ్రామర్ హైస్కూల్ డైనమిక్ స్కూల్ అవార్డుకు ఎంపికైంది. ఈ సందర్భంగా అవార్డును పాఠశాల కరస్పాండెంట్ శ్రీ కె.వి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గత 34 సంవత్సరాలుగా అంకిత భావంతో, విలువలతో కూడిన విద్యను అందిస్తున్నందుకు గాను ఉపాధ్యాయ బృందానికి దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. అవార్డు రావడంతో బాధ్యత మరింత పెరిగిందని, గత మూడు నాలుగు తరాల విద్యార్థులను తీర్చిదిద్దినట్లుగానే భవిష్యత్తులోనూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. అవార్డు వచ్చిన సందర్భంగా రాహుల్ ఎడ్యుకేషన్ సొసైటీ డైరెక్టర్ జి. నాగలక్ష్మి, ప్రిన్సిపాల్ ఆర్.ఎస్.ఎన్. రాజు, హెడ్ మాస్టర్ ఎం. భవాని, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## మాజీ ఎమ్మెల్యే కిశోర్ పరామర్శ, నివాళి

జాజిరెడ్డిగూడెం మండల **(జనంసాక్షి):**
తిమ్మాపురం పీఏసీఎస్ వైస్ చైర్మన్ కొణతం స్టాలిన్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుడు కరుణాకర్ రెడ్డిల తల్లి సరోజనమ్మ ఇటీవల మృతి చెందడంతో గురువారం తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగని సోమేష్ గౌడ్, మాజీ జడ్పీటీసీ, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు దావుల వీర ప్రసాద్ యాదవ్, మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, బొడ్డు సోమరాజు, దశరథ రామారావు, తండ లింగమూర్తి, బీఆర్ఎస్ నాయకులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగుతో అధిక దిగుబడులు

## రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ శాఖ అధికారి నా రెడ్డి సీతారాం రెడ్డి

**తిరుమలయపాలెం అక్టోబర్ 8 (జనంసాక్షి)**

రైతులు ఆధునిక సాంకేతిక పద్ధతులను అవలంబిస్తూ అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేపడితే అధిక దిగుబడులు సాధించేందుకు దోహదపడుతుందని తిరుమలాపాలెం మండల వ్యవసాయాధికారి సీతారాం రెడ్డి సూచించారు. గురువారం తిమ్మక్కపేట గ్రామంలో రాశి సీడ్స్ వారి ఆధ్వర్యంలో తిరుమలాపాలెం మండల పరిసర గ్రామాల రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, నాగేశ్వరరావు పొలంలో అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేసిన రాశి సీడ్స్ పత్తి పంటను రైతులకు క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా చూపించారు. ఈ సందర్భంగా నా రెడ్డి సీతారాం రెడ్డి మాట్లాడుతూ, అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేసే రైతులు పంటను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, అవసరమైన యాజమాన్య చర్యలను సరైన సమయంలో చేపట్టాలని సూచించారు. పత్తి పంటకు అవసరమైన ఎరువులను పంట దశకు అనుగుణంగా సమతుల్యంగా వినియోగించాలని, నీటి యాజమాన్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అదేవిధంగా పంటలో కలుపు మొక్కలు పెరగకుండా సకాలంలో నివారణ చర్యలు చేపట్టాలని, పురుగుల ఉనికిని ప్రారంభ దశలోనే గుర్తించి తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేస్తున్న రైతులు మొక్కల పెరుగుదల, పూత మరియు కాయల అభివృద్ధిని నిశితంగా గమనిస్తూ తగిన యాజమాన్య పద్ధతులను పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాశి సీడ్స్ కంపెనీ సిబ్బంది, టెరిటరీ మేనేజర్ పవన్ కుమార్, రమేష్, రాంబాబు, పత్తి నాగేశ్వరరావు గారు, ప్రసాద్ , రైతులతో పాటు కంపెనీ డిస్ట్రిబ్యూటర్లు వెంకటరమణ, సత్యనారాయణ గారు, సూర్య సీడ్స్ పునుకొల్లు పృథ్వీ పాల్గొన్నారు.



కళ్ళముందే ఎండిపోతున్న వరి పంటను కాపాడుకోవడానికి

# ట్యాంకర్లతో రైతు విశ్వ ప్రయత్నం

## భూగర్భ జలాలు అడుగంటి బోర్లలో నీరు మాయం

**కనగల్లు, అక్టోబర్ 8 (జనంసాక్షి)**



భూగర్భ జలాలు ఒక్కసారిగా అడుగంటడంతో రైతన్నకు కష్టాలు మొదలయినాయి. చేతికి వచ్చిన వరి పంట కళ్ళముందే నెర్రెలు పట్టి ఎండిపోతుండడంతో రైతు లుట్యాంకర్ల ద్వారా నీళ్లు తెచ్చి పంటను రక్షించుకునేందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. మండలంలో అధికంగా వరి పంటపై మక్కువ చూస్తున్న రైతులకు ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా పడకపోవడం, ఎల్‌ఈవో ప్రభావంతో బోరు బావులలో ఉన్న భూగర్భ జలాలు ఒక్కసారిగా తగ్గిపోయాయి. వరి పంట గింజ పట్టే దశలోనే ఇలాంటి పరిస్థితి రావడంతో పొలాలు నెర్రెలు వచ్చి ఆకులు పసుపు రంగులో మారిపోతుండడంతో రైతులు లక్షల రూపాయలు పంటపై పెట్టుబడి పెట్టి ఆరు నెలలు కష్టపడి పండించిన పంట కళ్ళముందే ఎండిపోవడంతో చూసి తట్టుకోలేక ఒక రైతు అప్పుచేసి ట్యాంకర్ల ద్వారా నీరు తెప్పించి పొలములోపోస్తు పంటను కాపాడుకుంటున్నాడు.

**కరెంటు ఉన్న బోర్ లో చుక్క నీరు లేదు ..**

**పాశం రాజు పొనుగోడు**



(పాశం రాజు పోనుగోడు)

కరెంటు ఉన్న బోర్లు చుక్క నీరు రావడంలేదని చేతికి వచ్చిన పంట కళ్ళముందే నెర్రెలు పట్టి ఎండిపోతున్నది చూడలేక ట్యాంకర్ల యాజ మాన్యను ఆశ్రయించి ఒక ట్యాంకర్ 1000 రూపాయల చొప్పున వెచ్చించి రోజుకు నాలు గు ట్యాంకర్లను తన పొలంలో పోయించు కుంటు పంటను కాపాడుకుంటున్నానని రైతు కన్నీరు పెట్టుకున్నాడు.

# ట్రస్మా రామన్నపేట మండల నూతన కమిటి ఎన్నిక

**రామన్నపేట, అక్టోబర్ 8 (జనంసాక్షి):**

తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) రామన్నపేట మండల నూతన కమిటీని గురువారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ట్రస్మా జిల్లా అధ్యక్షుడు పాలకుర్ల వెంకటేశం సమక్షంలో జరిగిన సమావేశంలో మండల కమిటీ గౌరవ సలహాదారుగా తిరుగుడు మల్లికార్జున్ ( వివేకానంద స్కూల్), గౌరవ అధ్యక్షులుగా గంగుల నరేందర్ రెడ్డి ( క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్), కమిటి ప్రెసిడెంట్ గా జె ఎస్ మార్టిన్ ( మదర్ థెరీసా స్కూల్), వర్కింగ్ ప్రెసిడెంట్ గా కనకాచారి (చైతన్య విద్యాలయం, ఇంద్రపాలనగరం), ప్రధాన కార్యదర్శి గా నకిరేకంటి నాగరాజు ( నాగార్జున స్కూల్), కోశాధికారిగా కె. శ్రీధర్ ( పల్లవి స్కూల్) ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీని శాలువాలతో, పూల మాలలతో సన్మానించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీరాములు, జిల్లా గౌరవ అధ్యక్షుడు మెరుగు మధు, జిల్లా నాయకులు మిర్యాల దుర్గా ప్రసాద్, కాసుల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు





# ప్రభుత్వ చేయూతతో విద్యార్థులు ప్రయోజకులు కావాలి

## డీఐఈఓ సులోచన రాణి

**నేరేడుచర్ల అక్టోబర్ 08 (జనంసాక్షి)**

ప్రభుత్వం అందిస్తున్న చేయూతతో విద్యార్థులు ప్రయోజకులు కావాలని సూర్యాపేట జిల్లా ఇంటర్ విద్యాధికారి బి.సులోచన రాణిఅన్నారు.గురువారం నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ పి.నీరజ అధ్యక్షతన విద్యార్థులకు ఏకరూప దుస్తులు,కాలేజీ బ్యాగులు,బెల్టు, ఐడీ కార్డులు,షూస్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డీఐఈఓ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ ఇంటర్ విద్యను ప్రైవేటుకు దీటుగా తీర్చిదిద్దుతోందని, పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్య అందించే లక్ష్యంతో అనేక మార్పులు,అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు.కళాశాల భవనాలకు పూర్వ వైభవం తీసుకువచ్చేలా అన్ని వసతులు కల్పించిందని,ఉచిత పుస్తకాలు, నోట్స్, దుస్తులు అందించడం విద్యార్థులకు వరమన్నారు.త్వరలో మధ్యాహ్న భోజన పథకం కూడా అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని తెలిపారు.తల్లిదండ్రులు ప్రైవేటు మోజులో పడకుండా ప్రభుత్వ విద్య వైపు మొగ్గు చూపాలని సూచించారు.అనంతరం కళాశాల ఆవరణలో విద్యార్థినులచే బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో హుజూర్‌నగర్ ప్రిన్సిపల్ గీతాబాయి, అధ్యాపకులు పి.వెంకటరమణ, డాక్టర్ మద్దిమడుగు సైదులు, ప్రణతి, కేవీఎన్ రావు, వెంకన్న, శ్రీనివాసులు, సునీత, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం దోరేపల్లి గ్రామాలకు వెళ్లే

# సిసి రోడ్డుపై మట్టి కుప్పలు

## వాహనాల రాకపోకలకు అంతరాయం ప్రమాదాలకు పిలుపు

**కనగల్లు, అక్టోబర్ 8 (జనంసాక్షి)**



నిత్యం ఆ రహదారి వెంట ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్లు, ఎడ్ల బండ్లు, రెండు గ్రామాల ప్రజలు కూలి పనులతో పాటు వ్యవసాయ పనులకు వెళ్లే రైతులకు రాకపోకలకుఎంతో సులభంగా మారింది. ఆ సీసీ రోడ్డుప్రస్తుతం మట్టి, గడ్డి చెత్త కుప్పలతో రహదారి ఇరుకుగా మారిన పరిస్థితి . మండలంలోని మదనాపురం దోరేపల్లి గ్రామాలకు రహదారి ఈ మధ్యనే లక్షల రూపాయలు ఖర్చు చేసి సిసి రోడ్డు నిర్మించారు. దీనితో చండూరు వైపు నుంచి నల్లగొండకు వెళుతున్న వాహనదారులు ఎదవెల్లి గ్రామ పక్కనుంచి మదనాపురం మీదుగా దోరేపల్లి గ్రామాల నుంచి సురక్షితంగా వెళుతున్నారు. ఈ సీసీ రోడ్డు పక్కనుంచి జెసిబి తో వరద కాలువ తొవ్వి అక్కడ వెల్లిన మట్టి, గడ్డి, చెత్త, పిచ్చి మొక్కలు తీసి రోడ్డు పైకి కిలో మీటర్ మేర కుప్పల్ కుప్పలుగా పొయ్యడంతో అటువైపు నుంచి వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సీసీ రోడ్డు సగానికి తగ్గిపోయి రెండు వాహనాలు ఎదురు ఎదురుగా వచ్చి పక్కకు తొలగిపోయే పరిస్థితి లేదు. వాహనదారులకు రాత్రి వేళలో మట్టి కుప్పలు కనిపించకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. ఏమాత్రం వర్షాలు పడిన మట్టి కుప్పలు కాస్త బురదగా మారి జారిపడే ప్రమాదం పొంచి ఉంది. రోడ్డుపైన పోసిన మట్టి కుప్పలను తరలించకుండా రోడ్డుపైనే వదిలివేయడంపై రైతులు, వాహనదారులు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**సీసీ రోడ్డుపై మట్టి కుప్పలను వెంటనే తొలగించాలి ..**

మదనాపురం దోరేపల్లి గ్రామాలకు వెళ్లే సిసి రోడ్డుపై పోసిన మట్టి కుప్పలు, గడ్డి, పిచ్చి మొక్కలను వెంటనే పక్కకు ఎత్తి సురక్షిత రహదారిగా ఉంచాలని రెండు గ్రామాల ప్రజలు అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

# అక్రమ అరెస్టులతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయొద్దు

రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ ,ఇండియా కూటమి నాయకుల అరెస్టుపై.. భగ్గుమన్న కాంగ్రెస్ శ్రేణులు

ఢిల్లీలో పోలీసులు వ్యవహరించిన తీరు, వారి అరెస్టు అప్రజాస్వామ్యం

చండూరులో కాంగ్రెస్ శ్రేణుల రాస్తారోకో

**చండూరు, అక్టోబర్ 8 (జనంసాక్షి)**



కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో పాటు ఇండియా కూటమి నాయకుల అరెస్టులను ఖండిస్తూ చండూరు పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు గురువారం భారీ రాస్తారోకో నిర్వహించాయి. ప్రధాన రహదారిపై బైఠాయించి కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం వైఖరికి వ్యతి రేకంగా నినాదాలు చేశారు. అనంతరం నిరసన గా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భం గా మున్సిపల్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షుడు మేకల సాగర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఐతరాజు మల్లేష్ మాట్లాడుతూ ఢిల్లీలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలపై పోలీసులు వ్యవహరించిన తీరు, వారి అరెస్టు ప్రజాస్వామ్య వ్యవస్థపై జరిగిన దాడి వంటిదని మండిపడ్డారు. ఓటర్ల జాబితాలో అర్హులైన ఒక్కరి ఓటును తొలగించినా సహించేది లేదని, భవిష్యత్తులో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అక్రమ అరెస్టులతో కూటమి నాయకుల పోరాటాన్ని అడ్డుకోలేరని, కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ పోకడలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, జిల్లా నాయకుడు కాసాల జనార్దన్‌రెడ్డి, కౌన్సిలర్ కోడి సుష్మ వెంకన్న, మండల, పట్టణ మహిళా విభాగం అధ్యక్షులు వందిరి రాధ, కారింగు పల్లవి, కోఆప్షన్ సభ్యుడు ఖలీల్, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి సంగెపు శ్రీను, నాయకులు ఫరీద్, మొగుదాల వెంకన్న, పన్నాల లింగయ్య, కారింగు రామ్మూర్తి, నేర్లకంటి రవికుమార్, సుజావుద్దీన్, కన్నెబోయిన నాగరాజు, ఇరిగి వెంకటేశం, గండు వెంకట్‌గౌడ్, రమాదేవి, పంగ రామకృష్ణ, బొల్ల జనార్దన్, సత్యం, సర్వేశ్‌చారి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో తొమ్మిది రోజుల పాటు ఘనంగా బతుకమ్మ సంబరాలు

- డా. జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్టోబర్ 10 నుంచి 18 వరకు వేడుకలు
- ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి బతుకమ్మ సంబరాలు..
- ఉత్తమ బతుకమ్మకు ప్రతిరోజూ పట్టుచీర బహుమతి - మరో నలుగురికి ప్రోత్సాహక బహుమతులు

**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 08 (జనం సాక్షి):**
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఈ ఏడాది కొత్తగూడెంలో తొమ్మిది రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు డా. జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ గురువారం ఒక ప్రకటన ద్వారా ప్రకటించింది.గత ఐదేళ్లుగా కొత్తగూడెం నియోజకవర్గంలో నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకలను ఈ ఏడాది మరింత విస్తృతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టనున్నట్లు అక్టోబర్ 10, శనివారం నుంచి అక్టోబర్ 18, ఆదివారం వరకు ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి కొత్తగూడెం విద్యానగర్ కాలనీలోని జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించనున్నారు.
ఈ వేడుకల్లో డా. జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, వరంగల్?ఖమ్మం?నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, తెలంగాణ మాజీ హెల్త్ డైరెక్టర్ డా. గడల శ్రీనివాసరావు పాల్గొననున్నారు. వేడుకల్లో భాగంగా ప్రతిరోజూ అత్యుత్తమంగా అలంకరించిన బతుకమ్మకు పట్టుచీరను ప్రథమ బహుమతిగా, మరో నలుగురు మహిళలకు ప్రోత్సాహక బహుమతులను అందజేయనున్నారు. బతుకమ్మ అంటే కేవలం పండుగ కాదు తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు, మన సంస్కృతికి నిలువెత్తు ప్రతీక ఈ వేడుకల్లో కొత్తగూడెం నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, బతుకమ్మ సంబరాలను విజయవంతం చేయాలని కోరారు.



**కార్యక్రమ వివరాలు**
: అక్టోబర్ 10?18 వరకు ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి కార్యక్రమం ఉంటుందనివేదిక: జనసేన పార్టీ జిల్లా కార్యాలయం, హెచ్‌పీ గ్యాస్ గోడౌన్ లైన్, విద్యానగర్ కాలనీ, కొత్తగూడెం.

**సంప్రదించవలసిన నంబర్:**
9701048341
రండి– బతుకమ్మ ఆడుదాం!
మన తెలంగాణ సంస్కృతిని, సంప్రదాయాలను ఘనంగా చాటుదాం! అనేనాదంతో ఘనంగా నిర్వహించినట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు.

# మధిరలో నవంబర్ 15న
# వంగవీటి రంగా విగ్రహావిష్కరణ

**మధిర, అక్టోబర్ 10 (జనంసాక్షి):**





మధిర పట్టణంలో మున్నూరు కాపు ముద్దుబిడ్డ, ప్రజా నాయకుడు స్వర్గీయ వంగవీటి మోహన రంగా విగ్రహ ప్రతిష్టకు ముహూర్తం ఖరారైంది. నవంబర్ 15వ తేదీ ఉదయం 10:15 గంటలకు మధిర–వైరా ప్రధాన రహదారిలోని కొండలరావు హాస్పిటల్ సమీపంలోని జిలుగుమాడు ఆర్చి రింగ్ సర్కిల్ సెంటర్ లో విగ్రహావిష్కరణ చేయాలని నిర్ణయించారు.మధిర మున్సిపాలిటీ పరిధిలోని లడ్కా బజార్ అయ్యప్ప స్వామి ఆలయ సమీపంలో ఉన్న మున్నూరు కాపు సంఘం కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ అధ్యక్షులు ఆళ్ల కృష్ణ అధ్యక్షతన, ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు నిర్వహణలో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమ ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. మున్నూరు కాపుల ఆరాధ్య దైవం, పేదల పెన్నిధి, కాపు జాతి ప్రదాత అయిన వంగవీటి మోహన రంగా విగ్రహాన్ని మధిర నడిబొడ్డున ఏర్పాటు చేయడం గర్వకారణమని నాయకులు అభిప్రాయపడ్డారు. విగ్రహావిష్కరణను అంగరంగ వైభవంగా నిర్వహించాలని, రాష్ట్ర నలుమూలల నుండి కాపు పెద్దలను, అభిమానులను ఆహ్వానించాలని తీర్మానించారు.అనంతరం మున్నూరు కాపు నాయకులు మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాతను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. విగ్రహావిష్కరణ ఆహ్వాన పత్రికను అందజేసి కార్యక్రమానికి రావాలని కోరారు. దీనికి ఆమె సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా హాజరై విగ్రహ ప్రతిష్టను విజయవంతం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏం సి చైర్మన్ బండారు నరసింహారావు, మాజీ మండల అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండారు రామారావు, ఎనిమిదవ కౌన్సిలర్ యన్నం కోటేశ్వరరావు, 19వ వార్డ్ కౌన్సిలర్ యన్నంశెట్టి అప్పారావు, మధిర నియోజకవర్గం అధ్యక్షులు ఆళ్ళ కృష్ణ , జిల్లా ఉపాధ్యక్షులు పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు , పట్టణాధ్యక్షుడు దేవిశెట్టి కృష్ణ, మండల అధ్యక్షుడు గంగిశెట్టి చిరంజీవి, తిరివీధుల రమేష్, మాజీ కోఆప్షన్ సభ్యులు కొరారి రాఘవ ,టిడిపి సీనియర్ నాయకులు రావూరి రంగయ్య, పసుపులేటి సత్యనారాయణ, జున్ను సుదర్శన్, బిజెపి నాయకులు రాంశెట్టి నాగేశ్వరరావు, రామిశెట్టి శ్రీనివాసరావు ,చిన్నం వెంకటేశ్వరరావు ,ఎక్కటీల కృష్ణారావు, లంకె మల్ల నాగేశ్వరరావు, వీరశెట్టి సీతారామయ్య ,పాలెపు వెంకటేశ్వర్లు, ఆకుల స్వామి, పగడాల శివ రామిశెట్టి కృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఏం ఎల్ సి ఓటు ఎన్రోల్మెంట్ పై అవగాహన కార్యక్రమం

**కల్లూరు అక్టోబర్ 8(జనంసాక్షి)**
బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య× ఆదేశాల మేరకు రాబోయే పట్టభద్రుల ఏం ఎల్ సి ఎన్నికల పై కల్లూరు లోని పలు ప్రైవేట్ స్కూల్స్ లో ఉన్న యాజమాన్యం టీచర్లను డా,లక్కినేని రఘు పెడకంటి రామకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కలిసి ఓటు నమోదు బిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం నల్గొండ వరంగల్ జిల్లా అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కి తమ మద్దతు ఇవ్వాలని కోరారు ఓటు నమోదుకు నవంబర్ 6 చివరి తేదీ మరియు 2023 లోపు గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన వారు అర్హులు అని పూర్వం ఓటు ఉన్న వారు కూడా మరల నమోదు చేసుకోవాలని సూచించారు కల్లూరు లోని ప్రతిభ స్కూలు అండ్ కాలేజీ ,సెంచరీ స్కూలు లెమర్ స్కూల్ ,లిటిల్ ఫ్లవర్ స్కూల్, బాలాజీ హై స్కూల్,నవ్యజ్యోతి జూనియర్ కాలేజ్,బాలాజీ హై స్కూల్,తెలంగాణ గ్రామర్ స్కూల్ లో యాజమాన్యం టీచర్లను కలిసి అవగాహన కల్పించారు ఓటు నమోదు కొరకు పార్టీ పరంగా ఏజెంట్ ద్వారా నమోదు చేస్తాం అని దానికి తగిన సర్టిఫికెట్ లను సిద్ధంగా ఉంచుకోవాల్సిందిగా కోరారు నమోదుకు సహకరించాల్సింది గా కోరటం జరిగింది. బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గారికి మద్దతు ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో యం డి ఇస్మాయిల్ మేకల కృష్ణ ఉబ్బన వెంకట రత్నం సయ్యద్ రౌఫ్ కొరకొప్పు ప్రసాద్ షేక్ కమిలి కొత్తపల్లి వెంకటేశ్వర్లు ఖమ్మంపాటి పుల్ల రావు బానోతు బాలు అజ్మీరా జమాలయ్య ఖమ్మంపాటి రమేష్ కాసిమల్ల పావనం నారుమళ్ల బాబు రావు ఇంతియాజ్ ఇర్ఫాన్ సన్నీ తదితరులు పాల్గొన్నారు



# వివాదంలో భూమి... పట్టాలో మాత్రం పేరు మార్పు..?

- పినపాక తహశీల్దార్ కార్యాలయంలో అక్రమ భూ బదలాయింపు ?
- ఇంటిపేరు,మనిషిపేరు ఒకే తీరు ఉండడంతో ఈ దారుణానికి వడిగట్టినట్లు బాధితుడు ఆరోపణ...!

**పినపాక, అక్టోబర్ 08(జనంసాక్షి):**



పినపాక మండలం, దుగినేపల్లి గ్రామ పరిధిలో ఉన్న సర్వే నంబర్ 277 లోని 2-16 ఎకరాల భూమి వివాదాల నడుమ కోర్టు పరిధిలో ఉంది. ఈ భూమికి నాలుగు నెలల క్రితం అప్పటి తహశీల్దార్ గొంది గోపాలకృష్ణ అక్రమంగా ఓ గిరిజనుడి పేరిట పట్టా చేసినట్లు బాధితుడు కందిమల్ల బుచ్చిలింగయ్య మంగళవారం ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ భూమి సుంకరి ముత్తయ్య తండ్రి చిన్ని అనే గిరిజనుడి పేరు మీద కలదు .ఇట్టి భూమిని 1959 వ సంవత్సరంలో అదే గ్రామానికి చెందిన గిరిజనేతరుడు కందిమల్ల మాణిక్యం (లేటు) సుంకరి ముత్తయ్య నుండి కొనుగోలు చేసినారు.గిరిజన చట్టం వర్తించకముందు కొన్న భూమి ఆనాటి నుండి కందిమల్ల మాణిక్యం కాస్తు సాగులో ఉండి పొజిషన్లో ఉన్నట్లు తెలిపారు.1954 వ సంవత్సరం రెవిన్యూ రికార్డ్ పహాణీలో అనుభవ,ఖాస్తు కాలంలో కందిమల్ల మాణిక్యం పేరు మీద ఉన్న ఈ భూమిపైకి ఎటువంటి సంబంధం లేని సుంకరి ముత్తయ్య తండ్రి సాయిలు కు చెందిన సుంకరి నాగార్జున్ భూమిపైకి అక్రమంగా వచ్చి బెదిరింపులకు దిగుతున్నట్లు బాధితుడు బుచ్చి లింగయ్య తెలిపారు.2018 వ సంవత్సరంలో భద్రాచలం పీఓ కోర్ట్ నుండి ఇంజెక్షన్ ఆర్డర్ పొంది, 2022 నుండి హైకోర్ట్ లో ఇట్టి భూమిపై విచారణ జరుగుతుండగా,కోర్ట్ పరిధిలో ఉండగా కోర్ట్ ఆదేశాలను దిక్కరించి గత కొన్ని నెలల క్రితం అప్పటి పినపాక్ తహశీల్దార్ గొంది గోపాల కృష్ణ ఎటువంటి సంబంధంలేని సుంకరి నాగార్జున్ పేరిట పట్టా చేసి అక్రమానికి ఒడిగట్టినట్లు బాధితుడు ఆరోపించాడు. ఈ భూమికి పట్టా చేసిన ఆధారాలు బాధితుడి వద్ద ఉన్నట్లు తెలిపాడు.కోర్ట్ ను దిక్కరించిన గత తహశీల్దార్ పై చర్యలు తీసుకొని తనకు తగు న్యాయం చేయాలని బాధితుడు కందిమల్ల బుచ్చి లింగయ్య కోరాడు.

**చరవాణిలో స్పందించిన తహశీల్దార్ గోపాలకృష్ణ :**
ఇట్టి భూ పట్టా విషయమై గత తహసీల్దార్ గొంది గోపాలకృష్ణను చరవాణిలో వివరణ కోరగా.. కోర్ట్ విచారణలో ఉన్న ఎటువంటి భూమికి తన హయాంలో పట్టా చేయలేదని చెప్పారు.

# కే ఓ సి ఓబి కార్మికుల బకాయులు ఇప్పించండి

## జనరల్ మేనేజర్ ఐ ఆర్ పి యంకు వినతి



**టేకులపల్లి, అక్టోబర్ 8(జనంసాక్షి):**
కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో పనిచేసిన ఓబీ కార్మికులకు ఎల్ ఎస్ ఎన్ కంపెనీ చెల్లించాల్సిన వేతనాలు ఇ,పీఎఫ్, బోనస్ తదితర బకాయిలను వెంటనే ఇప్పించాలి అంటూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో గురువారం కొత్తగూడెం జి యం ఐ ఆర్ పి యం కు జి యం పర్సనల్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జి యం ఐ ఆర్ పి యం జి యం పర్సనల్ మాట్లాడుతూ కార్మికులకు న్యాయం చేసే విధంగా కృషి చేస్తామని సానుకూలంగా స్పందించా రు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు)రాష్ట్ర అధ్యక్షులు ఎండి. రాసుద్దిన్, రీజియన్ కార్యదర్శి యన్.సంజీవ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తోడేటి నాగేశ్వర రావు,ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే సీతారామయ్యా జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగ పాణి,రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్ పాల్గొన్నారు.

# తాటి దారి కూటమి వైపేనా?



## బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పిన తాటి వెంకటేశ్వర్లు..

## తదుపరి అడుగు ఎటు?

**దమ్మపేట అక్టోబర్ 8 (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాజకీయాల్లో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు నిర్ణయం ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది.బీఆర్ఎస్‌లో తనకు తగిన గౌరవం దక్కలేదని అసంతృప్తి వ్యక్తం చేసిన తాటి వెంకటేశ్వర్లు పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించడంతో ఆయన తదుపరి రాజకీయ అడుగు ఏమిటన్నదానిపై నియోజకవర్గంలో ఆసక్తి నెలకొంది.ఇటీవల కొత్తగూడెంలో జరిగిన బీఆర్ఎస్ సమావేశానికి తనను ఆహ్వానించక పోవడం, వేదికపైకి పిలవకపోవడంపై తాటి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.సీనియర్ నాయకుడిగా తనకు కనీస గౌరవం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ,అనుచరులు,కార్యకర్తలతో చర్చించిన అనంతరం రాజకీయ భవిష్యత్‌పై నిర్ణయం ప్రకటిస్తానని వెల్లడించారు.ఇక తాటి ఆలోచన ఎటువైపు? అన్నదే ప్రస్తుతం అశ్వారావుపేట రాజకీయ వర్గాల్లో ప్రధాన చర్చగా మారింది.గతంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లి,అనంతరం తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరిన తాటి వెంకటేశ్వర్లు ఇప్పుడు మరోసారి పార్టీ మారే పరిస్థితి ఏర్పడటంతో ఆయన తదుపరి రాజకీయ ప్రయాణంపై ఊహాగానాలు మొదలయ్యాయి. ప్రత్యేకంగా అధికార కూటమి వైపు తాటి అడుగులు పడతాయా?లేక తన అనుచరులతో కలిసి మరో రాజకీయ వ్యూహాన్ని రూపొందిస్తారా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అయితే ప్రస్తుతం కూటమిలో చేరుతున్నట్లు తాటి వెంకటేశ్వర్లు అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. అందువల్ల ఆయన తదుపరి నిర్ణయంపై వస్తున్న ప్రచారాలను ఇప్పటికైతే రాజకీయ చర్చగానే చూడాల్సి ఉంటుంది.తాటి వెంకటేశ్వర్లుకు అశ్వారావుపేట నియోజకవర్గంలో ఉన్న రాజకీయ పరిచయాలు,అనుచర వర్గం,గత ఎన్నికల అనుభవం నేపథ్యంలో ఆయన తీసుకునే నిర్ణయం స్థానిక రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.బీఆర్ఎస్‌ను వీడిన తర్వాత తాటి ఎవరితో చర్చలు జరుపుతారు?ఏ పార్టీ నాయకత్వంతో సంప్రదింపులు చేస్తారు?తన అనుచరులు,కార్యకర్తల అభిప్రాయాలను ఎలా పరిగణనలోకి తీసుకుంటారు? అన్న అంశాలు ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి.రాజకీయాల్లో తాటి తదుపరి అడుగు కీలక మలుపుగా మారనుందా?లేక కొత్త రాజకీయ సమీకరణానికి తెరతీయనుందా?అన్నది రాబోయే రోజుల్లో తేలనుంది.అధికారిక ప్రకటన వచ్చే వరకు మాత్రం తాటి దారి కూటమి వైపేనన్నది నిర్ధారణ కాని అంశంగానే మిగిలింది.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పరిశీలన

**టేకులపల్లి, అక్టోబర్ 8(జనంసాక్షి):**
రైతులకు ప్రభుత్వ పథకాలు అందుకోవాలంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి కావడంతో వ్యవసాయ అధికారులు ముమ్మరంగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో టేకులపల్లి మండలంలోని దాసుతండ గ్రామంలో గురువారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వేల్పుల బాబురావు చేపడుతున్న ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. మండలంలో 2400 మంది రైతులు ఫార్మర్ ఐడి ఇంకా పూర్తి కానందున వ్యవసాయ విస్తరణ అధికారులు ఉదయాన్నే గ్రామాలకు వెళ్ళి ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు.కేంద్ర ప్రభుత్వ పథకాలు ఏమైనా లబ్ది పొందాలంటే కచ్చితంగా ఫార్మర్ ఐడి ను పట్టా ఉన్న ప్రతి రైతు చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని నీరుడు అన్నపూర్ణ, ఏఈఓ గౌస్, రైతులు పాల్గొన్నారు.



## శ్రీనిధి డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు

**మధిర, అక్టోబర్ 08 (జనంసాక్షి):**




శ్రీనిధి డిగ్రీ కళాశాలలో ఐసీటీసీ సెంటర్, ఏరియా హాస్పిటల్ మధిర ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం శ్రీనిధి విద్యాసంస్థల అధినేత వై. అనిల్ కుమార్ నెహ్రూ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఐసీటీసీ సెంటర్, ఏరియా హాస్పిటల్ మధిర కౌన్సిలర్ శ్రీ పి. సల్మాన్ రాజా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు హెచ్ఐవీ/ఎయిడ్స్ వ్యాప్తి, నివారణ చర్యలు, ముందస్తు పరీక్షలు, చికిత్స తదితర అంశాలపై అవగాహన కల్పించారు.కేసీపీ పొల్లయ్య స్వచ్ఛంద సేవా సంస్థ, మధిర శాఖ తరపున అవుట్‌రీచ్ వర్కర్లు సుజాత, రాధా పాల్గొని విద్యార్థులకు ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఆరోగ్యంపై అవగాహన కలిగి, సమాజంలో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై ఉన్న అపోహలను తొలగించేందుకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో న్యాయవాదుల రాస్తారోకో



**ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 8 (జనంసాక్షి )**
కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఖమ్మం కాంగ్రెస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు ఎదుట రాస్తారోకో నిర్వహించారు. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ, ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలని, అక్రమ అరెస్టులను ఖండించాలని డిమాండ్ చేస్తూ న్యాయవాదులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. "బీజేపీ డౌన్ డౌన్" జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలంటూ నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది స్వామి రమేష్ కుమార్ మాట్లాడుతూ.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డిపై జరిగిన దాడి ఘటనను తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలియజేస్తున్న ప్రజాప్రతినిధులపై దాడులు జరగడం ఆందోళనకరమన్నారు. ప్రజల తరపున ప్రశ్నించే ప్రజాప్రతినిధుల గొంతును అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ఎంపీపై జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం, నిష్పాక్షికత ఉండాలని కోరారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను బలోపేతం చేసే విధంగా ఎన్నికల సంఘం పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయవాదులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పట్ల అనుసరిస్తున్న విధానాలను పునః పరిశీలించాలని, తెలంగాణ ప్రజల హక్కులు, ప్రయోజనాలను గౌరవించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును ప్రతి ఒక్కరికీ కల్పించాలని కోరారు. ప్రజా సమస్యలపై న్యాయవాదులు ప్రజల తరపున తమ గళాన్ని నిరంతరం వినిపిస్తారని పేర్కొన్నారు.ఫెడరేషన్ ఆఫ్ లీగల్ ప్రొఫెషనల్ అధ్యక్షుడు తాళ్లూరి దిలీప్ చౌదరి కార్యక్రమంలో పాల్గొని న్యాయవాదుల నిరసనకు మద్దతు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ ప్రజాస్వామ్య హక్కులు, రాజ్యాంగ విలువల పరిరక్షణకు న్యాయవాదులు తమ వంతు బాధ్యతగా నిలబడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ లీగల్ సెల్ న్యాయవాదులు బత్తుల బసవపు పున్నయ్య, కర్లపూడి శ్రీనివాసరావు, వై.వి. శ్రీనివాస్ నాయుడు, సింగం జనార్ధన్, కాసర రాజశేఖర్ రెడ్డి, హేమంత్ కుమార్, ఆకుల శేఖర్, ఎస్వీ రమణ, ఆర్ ఎల్ ఎన్ శాస్త్రి, పాములు దానయ్య చంద్రశేఖర్ గుప్తా, డోన్వాన్ వెంకియ్య, డి .రాము,పంబ నాగేశ్వరరావు, పి. పాపారావు, చంద్రశేఖర్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు. మహిళా న్యాయవాదులు పూట్కూరి విజయలక్ష్మి, ప్రవళిక, అనుష తదితరులు కూడా పాల్గొని నిరసనకు మద్దతు తెలిపారు.

## భద్రాచలం డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

భద్రాచలం అక్టోబరు 08 (జనంసాక్షి)
భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను విద్యార్థులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, కోలాట నృత్యాలతో విద్యార్థినులు సందడి చేశారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ఐకమత్యం, స్ఫూర్తికి ప్రతీక అని అన్నారు. ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగగా బతుకమ్మకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. మహిళా సాధికారత విభాగం కన్వీనర్ డాక్టర్ వెల్లంకి రాఘసుమ, అకాడమిక్ కోఆర్డినేటర్ హిమజ, అధ్యాపకులు హవీలా, కపిల భారతి, డాక్టర్ సమీర, శరణ్య, భవాని, కల్పన, పావని, ఊర్వశి, శశికళ, పూర్ణిమ, కృష్ణవేణి, ఆఫీస్ సూపరింటెండెంట్ రేవతి తదితరులు పాల్గొన్నారు.



## పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'టీబీ ముక్త్ భారత్' అవగాహన కార్యక్రమం

**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 8, (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ టీబీ యూనిట్ పరిధిలోని పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ (స్వయంప్రతిపత్తి) కళాశాలలో 'టీబీ ముక్త్ భారత్' జోష్ టీమ్ జిల్లా కమిటీ నియామకంలో భాగంగా క్షయ వ్యాధిపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.సి.సి (ఎన్ సి సి), ఎన్.ఎస్.ఎస్ ( ఎన్ ఎస్ ఎస్) విద్యార్థులకు వాలంటరీ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి. పద్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలోనే భారతదేశం సంపూర్ణంగా క్షయ రహితంగా మారాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ మాట్లాడుతూ... విద్యార్థులు క్షయ (టీబీ) వ్యాధిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, సమాజంలో టీబీ నియంత్రణకు ముందడుగు వేస్తూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అనంతరం జిల్లా క్షయ వ్యాధి పి పి ఎం/ ఏ సి ఎస్ ఎం కోఆర్డినేటర్ సోమయ్య మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలు, నిర్ధారణ పరీక్షలు మరియు చికిత్సా విధానాల గురించి విద్యార్థులకు




వివరంగా అవగాహన కల్పించారు.కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా ప్రారంభించిన 'టీబీ ముక్త భారత్' ప్రత్యక్ష కార్యక్రమాన్ని విద్యార్థులందరూ ఆసక్తిగా వీక్షించారు. ఈ సందర్భంగా పలువురు ఎన్ సి సి, ఎన్ ఎస్ ఎస్, విద్యార్థులు క్షయ రహిత భారత్ కోసం వాలంటీర్లుగా తమ పేర్లను నమోదు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్ఎస్ అధికారి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వేముల కామేశ్వరరావు, కళాశాల ఎన్సిసి అధికారి జి. ధర్మారావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డి. రమేష్, కళాశాల సూపరింటెండెంట్ టి. విజయ ప్రసాద్, అధ్యాపకురాలు శ్రీదేవి, డిపిసి శిరీషలతోపాటు పాటు పి హెచ్ సి సిబ్బంది, ఎన్ టి ఈ పి కీ-స్టాఫ్, ఏ ఎన్ ఎం ల మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# పూలసింగిడి- బతుకమ్మల సందడి

**ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 8 (జనంసాక్షి )**

తెలంగాణమే పూలసింగిడై బతుకమ్మై పుడమి పూవై బతుకు పరిమళైన తరుణం లో గురువారం నాడు ఎస్ ఆర్ బి జిఎన్ఆర్ కళాశాల ఉమెన్ ఎంపవర్ మెంట్ సెల్-కల్చరల్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలోముందస్తుగా నిర్వహించిన బతుకమ్మ సంబురాలులో భాగంగా పోటిల ను నిర్వహించారు, కళాశాల విద్యార్థినులు ఉల్లాసంగా ఉత్సాహంగా బంగారు బతుకమ్మలను స్వాగతించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా మాట్లాడుతూ తెలంగాణ జీవన సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీకగా నిలిచిందని భావితరాలు ఈ పూలు పండుగను కాపాడుకోవాలని విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో సైన్స్ వైస్ ప్రిన్సిపల్ డా.ఏ .నర్సమ్మ,ఉమెన్ ఎంపవర్ మెంట్ సెల్, కల్చరల్ కమిటీ కోఆర్డినేటర్లు డా.ఉదయలక్ష్మి,ఆర్.కోటమ్మ ,ఐ.క్యూఏసి కోఆర్డినేటర్ డా.ఎం.సునంద , ఎగ్జామ్స్ కంట్రోలర్ డా.రమాసత్యవతి, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డా.ఎం.పిచ్చయ్య, డా.ధర్మయ్య,ఎన్.సి.సి ఆఫీసర్ డా.ఓంకార్, వివిధ విభాగాల మహిళా అధ్యాపకులు , విద్యార్థినులు పాల్గొన్నారు.చివరగా బతుకమ్మ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.



## ఏలూరి హైమావతి పార్థివదేహానికి నివాళులు అర్పించిన టీజేఏసీ చైర్మన్ మందడి ఇజ్రాయిల్

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 8 (జనంసాక్షి)**

తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామపంచాయతీ శివారు పాపాయిగూడెం గ్రామానికి చెందిన ఏలూరి హైమావతి (40) డెంగ్యూ జ్వరంతో బుధవారం మృతి చెందారు. ఆమె మృతి విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా టీజేఏసీ చైర్మన్ మందడి ఇజ్రాయిల్ పాపాయిగూడెం లోని ఆమె నివాసానికి వెళ్లి పార్థివదేహాన్ని సందర్శించారు.హైమావతి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా టీజేఏసీ చైర్మన్ మందడి ఇజ్రాయిల్ పిండిప్రోలు గ్రామ మాజీ సర్పంచ్ అంగడి వీరస్వామి, సీపీఎం సీనియర్ నాయకులు దొండేటి ఆనందరావు, పిఎసిఎస్ అధ్యక్షులు చావా వేణుగోపాలకృష్ణ పప్పుల ఉపేందర్ ప్రెస్‌క్లబ్ మాజీ అధ్యక్షులు ఏలూరి ఆనందరావు, షేక్ నిజాం తదితరులు పాల్గొని హైమావతి పార్థివదేహానికి నివాళులర్పించారు.



## అవార్డు అందుకున్న మహాదేవపురం సర్పంచ్ అనిత ప్రభాకర్

**బీబీనగర్ (జనంసాక్షి):**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహాదేవపురం గ్రామాన్ని క్షయ రహిత గ్రామంగా ఎంపిక చేశారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సర్పంచ్ దండెం అనిత ప్రభాకర్ ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో క్షయ వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు అనుమానితులను గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించడం, అవగాహన కార్యక్రమాల ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్ట కలిగామని అన్నారు. గ్రామంలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, గ్రామపంచాయతీ సిబ్బంది సమన్వయంతో కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని, ప్రభుత్వం మహాదేవపురం గ్రామాన్ని ఉత్తమ గ్రామంగా ఎంపిక చేయడం సంతోషదాయకమని సర్పంచ్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఖమ్మం ఎంపీ పై లాఠీ-చార్జ్‌ను ఖండించిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం, అక్టోబర్ 8 (జనంసాక్షి)**

ఢిల్లీలో ఇండియా కూటమి నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డిపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం నిర్వహించిన నిరసనలో ఎంపీ పాల్గొని, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతో కలిసి జంతర్‌మంతర్ వైపు వెళ్తున్న సమయంలో పోలీసులు లాఠీచార్జ్ చేయడంతో రఘురాం రెడ్డి గాయపడినట్లు మంత్రి పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధిపై ఈ విధంగా లాఠీచార్జ్ చేయడం బాధాకరమన్నారు. ఓటు హక్కు అంశంపై ప్రతిపక్షాలు చేపట్టిన పోరును అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఈమేరకు గురువారం ఓ ప్రకటన లో పేర్కొన్నారు.

## తుర్రంవారిగూడెం రోడ్లు, గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే హామీ

**అశ్వాపురం అక్టోబర్ 8 (జనంసాక్షి):**

తుర్రవారిగూడెం గ్రామపంచాయతీలో రోడ్ల సమస్యల పరిష్కారంతో పాటు గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు.గ్రామంలో ప్రజల సౌకర్యార్థం అంతర్గత సీసీ రోడ్లు నిర్మించాలని కోరుతూ సర్పంచ్ కుంజ జాన్, ఉపసర్పంచ్ ధరావత్ హర్ష నాయక్, మండల నాయకులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం అందజేశారు.అలాగే రైతులు తమ పంట పొలాలకు వెళ్లేందుకు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తిరుమలగూడెం, కొమ్ముగూడెం మార్గాల్లో గ్రావెల్ (మొరము) రోడ్లు మంజూరు చేయాలని కోరారు.ప్రజాప్రతినిధులు అందించిన వినతిపై స్పందించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, రోడ్ల సమస్యల పరిష్కారంతో పాటు గ్రామ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు ప్రజాప్రతినిధులు, మండల నాయకులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ బరిలో ఉద్యమకారుడు వెంకన్న

- వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల స్థానానికి సన్నాహాలు
- రాజకీయాలకు అతీతంగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి మొగ్గు
- విద్యార్థులు, నిరుద్యోగుల గళం వినిపించడమే లక్ష్యం



**కూసుమంచి, (జనంసాక్షి) :**

నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు పిండిగ వెంకన్న (తెలంగాణ వెంకన్న) నిలిచేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. రాజకీయాలకు అతీతంగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని ఆయన భావిస్తున్నట్లు సమాచారం. ఉద్యమ ఆకాంక్షలు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యమకారుల సమస్యలను చట్టసభ వేదికగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉద్యమ సంఘాల ప్రతినిధులు పేర్కొంటున్నారు.

**ఉద్యమంలో క్రియాశీలక పాత్ర..**

ఖమ్మం జిల్లా కూసుమంచి మండలానికి చెందిన వెంకన్న, తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించారు. తెలంగాణ విద్యావంతుల వేదిక, తెలంగాణ జేఏసీ, వికాస సమితి తదితర సంస్థల్లో క్రియాశీలక సభ్యుడిగా పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో ఉద్యమ నాయకులతో కలిసి విస్తృతంగా పర్యటించి భావజాల వ్యాప్తికి కృషి చేశారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం కూడా సామాజిక పోరాటాలు కొనసాగిస్తూ తెలంగాణ వికాస సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుతం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఉద్యమకారులకు 250 గజాల నివేశన స్థలం కేటాయింపు అంశంలో ప్రభుత్వం నుంచి అధికారికంగా వచ్చిన ప్రత్యుత్తరం వెంకన్న పేరిటే కావడం గమనార్హం.

మూడు జిల్లాలతో విస్తృత సంబంధాలు..

వెంకన్నకు ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాలతో విడదీయరాని అనుబంధం ఉంది. ఖమ్మం ఆయన స్వస్థలం కావడంతో విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులతో నిరంతర సంబంధాలు కలిగి ఉన్నారు. ఆయన పూర్వీకుల స్వగ్రామం సూర్యాపేట సమీపంలోని కుడకుడ కావడంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలో విస్తృత బంధుత్వాలు, పరిచయాలు ఉన్నాయి. ఉద్యమ కాలం నుంచి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఉద్యమకారులతోనూ ఆయనకు సన్నిహిత సంబంధాలు కొనసాగుతున్నాయి. ఎలాంటి రాజకీయ పార్టీ ప్రాథమిక సభ్యత్వం లేని వెంకన్న, ప్రజాసమస్యలే ఎజెండాగా బరిలోకి దిగుతుండటంతో నియోజకవర్గ పట్టభద్రుల్లో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది.

## జాయింట్ కలెక్టర్కు టీజేఏ వినతి పత్రం



**ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 8 (జనంసాక్షి)**

జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఖమ్మంలో జర్నలిస్టులకు కేటాయించిన 23 ఎకరాల భూమిని అర్హులైన జర్నలిస్టులకు వెంటనే పంపిణీ చేయాలని తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. అలాగే పెండింగ్‌లో ఉన్న అక్రిడిటేషన్ కార్డులను తక్షణమే మంజూరు చేసి అందించాలని కోరుతూ ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డికి టీజేఏ నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా టీజేఏ నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, అలాంటి జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గతంలో జర్నలిస్టుల కోసం కేటాయించిన 23 ఎకరాల భూమి పంపిణీ ప్రక్రియను వేగవంతం చేసి, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. పెండింగ్‌లో ఉన్న అక్రిడిటేషన్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని, దీనివల్ల జర్నలిస్టులు తమ వృత్తిపరమైన విధులను మరింత సౌకర్యవంతంగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీజేఏ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు జి. నాగస్వామి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు శంకువార్ ప్రశాంత్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ ఖాసిం, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎం.డి. రషీద్, జిల్లా నాయకులు వాసం రాజేంద్ర ప్రసాద్, నల్లమోతు శ్రీనివాసరావు, పవన్ కుమార్, వంశీ,వేంపటి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత ఆట వస్తువులు, స్టేషనరీ పంపిణీ

❍ ముఖ్య అతిథులుగా హాజరైన చౌటుప్పల్ ఎస్సైలు నర్సిరెడ్డి, రాంబాబు

❍ఎస్సార్ లాబరేటరీ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం వితరణ

**చౌటుప్పల్ అక్టోబర్ 7(జనం సాక్షి)**

చౌటుప్పల్ మండల పరిధిలోని జై కేసారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎస్సార్ లాబరేటరీ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం ఆధ్వర్యంలో గురువారం ఉచిత స్టేషనరీ, ఆట వస్తువులను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన చౌటుప్పల్ ఎస్సై నర్సిరెడ్డి విద్యార్థులకు డిక్షనరీలు, కాపీ రైటింగ్ బుక్స్, నోట్ బుక్స్, కలరింగ్ బుక్స్, డైరీలతో పాటు చెస్ బోర్డులు, వాలీబాల్, రింగ్ బాల్, క్రికెట్ కిట్ తదితర ఆట వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై నర్సిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో, కష్టపడి చదివి ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు శారీరక దారుఢ్యానికి ఆటలు కూడా ఎంతో అవసరమని సూచించారు. మరో అతిథి ఎస్సై రాంబాబు మాట్లాడుతూ, తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ఈ రోజు మీ ముందు పోలీస్ అధికారిగా నిలబడ్డానని గుర్తుచేశారు. విద్యార్థులంతా బాగా చదివి, భవిష్యత్తులో తాము చదువుకున్న పాఠశాలలకే ముఖ్య అతిథులుగా వచ్చే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు.

**14 ఏళ్లుగా విద్యా వాలంటీర్ల సేవలు:**

ఎస్సార్ లాబరేటరీస్ యాజమాన్యం దిలీప్ కృష్ణ, మౌనిక మాట్లాడుతూ.. తమ కంపెనీ సామాజిక బాధ్యతగా గత 14 సంవత్సరాలుగా ఈ పాఠశాలకు ఇద్దరు విద్యా వాలంటీర్లను నియమించి, వారికి సొంత నిధులతో వేతనాలు అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలకు అవసరమైన ప్రతీ వస్తువును సమకూరుస్తున్నామని, గ్రామ ప్రజలంతా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి ఈ వసతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పాఠశాలకు జై కేసారం గ్రామ అభివృద్ధికి ఎస్సార్ ల్యాబ్ యాజమాన్యం అందిస్తున్న నిరంతర సహకారానికి గ్రామ సర్పంచ్ సమిరెడ్డి భారతమ్మ జనార్దన్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జే. శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఏ.కే. రమాదేవి, ఉపాధ్యాయులు బి. సునంద, జి. వెంకటేశం, ఉప సర్పంచ్ బోదాసు స్వాతి వెంకటేష్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు ,విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## త్రినిటీ స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**చౌటుప్పల్ అక్టోబర్ 8(జనం సాక్షి)**

చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణంలో త్రినిటీ హై స్కూల్ కిడ్స్ జోన్లో చిన్నపిల్లలతో బతుకమ్మ సంబరాలు ఘనంగా చేశారు.ఉపాధ్యాయులు చిన్నపిల్లలతో బతుకమ్మ ఆట ఆడించారు.అలాగే త్రినిటీ హై స్కూల్ ప్రిన్సిపాల్ డైరెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ అంటే కేవలం పూల పండుగ మాత్రమే కాదు.అది మన బతుకును ఇచ్చే ప్రకృతిని, చెరువులను, మట్టిని ఆరాధించే ఒక గొప్ప సంస్కృతి. తంగేడు, గునుగు, బంతి, చామంతి వంటి తీరొక్క పూలతో గౌరమ్మను కొలుస్తూ, తొమ్మిది రోజుల పాటు సాగే ఈ వేడుక మన గ్రామీణ జీవన సౌందర్యాన్ని ప్రపంచానికి చాటి చెబుతుంది.మన కాకతీయ రాజుల కాలం నుండి, మన జీవనాధారమైన చెరువులను కాపాడుకుంటూ, వాటికి కృతజ్ఞతగా పూలతో బతుకమ్మను చేసి నీటిలో నిమజ్జనం చేసే గొప్ప సంప్రదాయం ఇది. "బతుకు అమ్మ" అంటే మన బతుకును బతికించే అమ్మగా గౌరమ్మను పూజిస్తాం. ఈ పండుగ మనలో ఐక్యతను, ఆనందాన్ని, తోబుట్టువుల అనుబంధాన్ని మరింత పెంచుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునులు లోవ కుమారి పూజా రెడ్డి కరుణ బి స్వరూప భార్గవి మౌనిక అరుణ ఏ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## దేవి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించే నిర్వాహకులు ముందుగా పోలీసు వారి అనుమతి పొందాలి

### ఎస్ఐ చలికంటి నరేష్

**హుజూర్ నగర్, అక్టోబర్ 8 (జనంసాక్షి):**

దేవి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించే నిర్వాహకులు ముందుగా పోలీసుల అనుమతి పొందాలని హుజూర్ నగర్ సబ్ ఇన్ స్పెక్టర్ చలికంటి నరేష్ తెలిపారు. గురువారం హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ లో దేవి నవరాత్రి ఉత్సవాల నిర్వాహకులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడుతూ– ఉత్సవాలను భక్తి భావంతో, పండుగ వాతావరణంలో నిర్వహించుకోవాలి.

– రోడ్లపై ప్రయాణికులకు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలి.

– విద్యుత్ అవసరాల కోసం విద్యుత్ అధికారుల అనుమతి తప్పనిసరిగా పొందాలి.– డీజే సౌండ్ సిస్టమ్ కు ఎటువంటి అనుమతి లేదు, మండపాల వద్ద అశ్లీల నృత్యాలు, పాటలు పెట్టరాదు.– మండపాల వద్ద ఎటువంటి గొడవలు, కొట్లాటలు జరిగినా కమిటీ వారే పూర్తి బాధ్యులు అవుతారు, వారిపై కేసులు నమోదు అవుతాయి.

– ప్రతిరోజూ మండపాల వద్ద ఉత్సవాలు ముగిసే వరకు కనీసం నలుగురు కమిటీ సభ్యులు ఉండాలి.

– ఏదైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం నియామకం

### చైర్‌పర్సన్‌గా రంగినేని స్పందన, వైస్ చైర్మన్‌గా మునగాల భాస్కర్ రెడ్డి



**నేరేడుచర్ల, అక్టోబర్ 8( జనంసాక్షి) :**

రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతన పాలకవర్గం నియమించారు.నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఐదవ పాలకవర్గాన్ని నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.వ్యవసాయ, సహకార శాఖ జారీ చేసిన జీవో ఆర్టీ నంబర్ 687 ప్రకారం,మార్కెట్ కమిటీ నూతన చైర్‌పర్సన్‌గా రంగినేని స్పందన, వైస్ చైర్మన్‌గా మునగాల భాస్కర్ రెడ్డి నియమితులయ్యారు.నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు రంగినేని స్పందన చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ మునగాల భాస్కర్ రెడ్డి, సూరోజు రవీంద్ర చారి,పోతురాజు జ్యోతి,బుర్రి వెంకటయ్య,రామావత్ వస్యా,ధనావత్ సైదులు,ఉట్కూరి సైదులు,కర్నం రామ నర్సయ్య, పల్లె కాశయ్య, గడ్డం ప్రియాంక,కత్తి శ్రీనివాస్ రెడ్డి, పోల విశ్వనాథం,రెబ్బె రమేష్, అధికారిక సభ్యులు జిల్లా మార్కెటింగ్ అధికారి,సూర్యాపేట.సహాయ వ్యవసాయ సంచాలకులు, హుజూర్‌నగర్, మున్సిపల్ చైర్మన్, నేరేడుచర్ల. వ్యవసాయ, సహకార శాఖ ఏపీసీ అండ్ సెక్రటరీ కె.సురేంద్ర మోహన్ పేరుతో ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ అయ్యాయి. నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం నియామకానికి సహకరించిన రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి కి నూతనంగా నియమితులైన పాలకవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.రైతుల ప్రయోజనాలను పరిరక్షించడం, వ్యవసాయ ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడం, మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నామని నూతన పాలకవర్గం తెలిపారు.

## నీటి పైపులైన్ రిపేరు కొరకు రోడ్డును తోమారు, పూర్తయిన పూడ్చకుండా వదిలేశారు



**చండూరు,అక్టోబర్ 8 (జనంసాక్షి)**

మిషన్ భగీరథ నీటి పైపు రిపేరు కోసం ప్రధాన రహదారీని తవ్వి, అలాగే వదిలేయడం వల్ల స్థానికులకు,వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయి.వాహనదారులు, పాఠశాల విద్యార్థులు ప్రమాద బారిన పడక ముందే ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. చండూరు మున్సిపాలిటీ పరిధి గుండ్రపల్లి రోడ్డు హైస్కూల్ కు వెళ్లే దారిలో ఇటీవల మిషన్ భగీరథ నీటి పైపులైన్ రిపేరు కొరకు రోడ్డును తవ్వడం జరిగింది. అయితే, రిపేరు పూర్తయిన తర్వాత గుంతను పూడ్చకుండా రోడ్డును అలాగే వదిలేశారు. దీనివల్ల ఇక్కడ నుంచి ప్రయాణించే వాహనదారులు, నడిచే ప్రజలు, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉంది, సంబంధిత అధికారులు స్పందించి ఈ రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేయించి, పూర్వ స్థితికి తీసుకురావాలని కోరుతున్నారు.

## సూర్యాపేటను కరువు జిల్లాగా ప్రకటించాలి:సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లునాగార్జున రెడ్డి



**సూర్యాపేట (జనంసాక్షి):**

జిల్లాలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా వరి పంటలు ఎండిపోతున్న ప్రభుత్వం స్పందించడం లేదని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు.సూర్యాపేట జిల్లాను వెంటనే కరువు జిల్లాగా ప్రకటించి, కరువు సహాయక చర్యలను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని డిమాండ్ చేశారు.గురువారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతులు ఎంతో ఆశతో సాగు చేసిన వరి పంటలకు అవసరమైన సమయంలో నీరు, విద్యుత్ అందక పంటలు ఎండిపోతున్నాయని అన్నారు.ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని అన్నారు.పంటలకు కీలకమైన సమయంలో విద్యుత్ కోతలు విధించడం వల్ల మోటార్లు నడవక, నీరు అందక వరి పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు.రైతుల పంటలను కాపాడేందుకు రోజుకు కనీసం 18 గంటల నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.ఎండిపోతున్న పంటలను ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పరిశీలించి, నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం అందించాలని అన్నారు.మరోవైపు విద్యుత్ చార్జీల పేరుతో ట్రూ అప్ చార్జీల భారాన్ని ప్రజలపై మోపడం సరికాదని అన్నారు.ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పుడు విద్యుత్ చార్జీల భారం మోపితే పేద, మధ్యతరగతి కుటుంబాలపై మరింత ఆర్థిక ఒత్తిడి పెరుగుతుందని అన్నారు. ట్రూ అప్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు.కరువు పరిస్థితులపై ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలను సమీకరించి పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని అన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

### ముద్దసాని కిరణ్ రెడ్డి

**వలిగొండ, అక్టోబర్ 8 (జనం సాక్షి )**

మండలంలోని మొగిలిపాక గ్రామానికి చెందిన ఉండాడి ఎల్లమ్మ గురువారం ఉదయం అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకొని వారి కుటుంబానికి 10,000 ఆర్థిక సహాయం చేసిన శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బీమనబోయిన బిక్షపతి బిక్షపతి,మాజీ సర్పంచ్ జక్కుల శంకరయ్య,పాల సంఘం చైర్మన్ అమిర్శెట్టి శ్రీనివాస్ , బిఅర్ఎస్ పార్టీ నాయకులు పబ్బు మల్లేష్ గౌడ్,ముద్దసాని శేఖర్ రెడ్డి,మొగిలిపాక దుర్గయ్య, గుండాల రమేష్,మొగిలిపాక పెంటయ్యా, మర్ల లక్ష్మయ్య,మచ్చ రాజు,మచ్చ సుధాకర్,మచ్చ రమేష్ పాల్గొన్నారు.

